
# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*

పితృ దేవో భవ




HAPPY FATHER'S DAY


**TFAS Home Page URL address: http://shell.idt.net/~jonnada1**

**TFAS, C/O**
**Raghav Ponnaluri**
**450 Westend Ave. #48**
**North Plainfield, NJ 07060**

Bulk Rate
US Postage
Paid
Permit # 55
Somerset, NJ

Address Correction Requested

JUNE 1997


ABSON
IMPORTS, INC.
1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
Tel: (908) 205-1515; Fax: (908) 205-1516
email: absil@aol.com
On other days by appointment only
నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం
We carry Freshwater Pearls, Coral,
Goldstone, Jade & Semi-Precious Beads,
Readymade Semi-Precious Stone
Necklaces ... and much, much more!
You are invited to come and visit our
new showroom and
TAKE ADVANTAGE OF OUR
GOOD QUALITY & PRICES
On Other Days By Appointment Only
abson imports
1628 Oaktree Rd
wood ave
Exit 131
Garden State Pkwy.
SOUTH
HWY 27

1096/997

## From The President.....

June 1997

Dear Members/Guests:

Last few months, we were very busy organizing The Spring Festival. As such, we could not spend much time on The Special Issue of Telugu Jyothi we talked about earlier. Now, we are focusing our attention on this project. We got quite a few invited articles from several contributors. However, we are still waiting for a few invited articles. Our current plans are to release this issue during fourth quarter of this year Please bear with us.

During this year's Spring Festival, a Fashion Show was organized for the first time in our programs. This show was organized by two very talented youngsters from our community. They are Karunya Manikonda and Priya Nori. Models in the Fashion Show did a superb job! However, the program itself needed better choreography. Audience as well as the youngsters that organized it were little disappointed. I commend Karunya and Priya for taking the initiative. I also encourage them to learn from this experience. This experience will help you when you enter job market. I venture to point out to them that in today's work place, there is increased emphasis on teamwork and team building. I also want to express my sincere thanks to Manikonda Gowri for giving encouragement to these youngsters.

**Rama K. Jonnada**
President, TFAS

## Congratulations Suhas!

Suhas Radhakrishna graduated in the class of 1997 from Rutgers Preparatory School as Valedictorian, bagging several meritorious awards for highest scholarship, mathematics, science and scholar athlete. He was Star Ledger Scholar for Somerset County this year. He is an AP Scholar with Distinction. His other interests include tennis, vocal music and art. He will be pursuing studies at Harvard University this fall. His ambition is to become a neurosurgeon. He is the son of Dr. Vijaya and Madura Radhakrishna of Piscataway who are life members of TFAS. TFAS congratulates Suhas and their parents.



## ఈశ్వర

వాలుకనుల వాసంతి! పరువాల పార్వతి!
పూలమావిరెమ్మల సుగంధాల వసంతాలతో
ఆదిదేవుని అందముగనడుగిడితవా
ఉగాదిన "ఈశ్వర" నామ ఏడాది, దేవదేవీ!

మరుల మదవతివే త్రిగుణాంబ కామేశ్వరి
సిరులను కాదన్న నిర్గుణబ్రహ్మ ఈశ్వరుని
మర్మము మాయన బడవేసితివే, కామేశులై
అరులజాచి ఆనందముగ జేసిరి సృష్టిని.

ప్రకృతి పులకించె నటరాజు నటనముల
పసిపాప బాలగౌరి చిందించె బోసినవ్వులు
వేపుపూత, మావిపిందె, చింతపండు చిందులేసే
షడుచుల ఉగాదిపాకం "అహం" పెంచె! జననీ!!

బొడ్డుమల్లె మనసున కోరిక చంద్రుడు పెంచె
దొడ్డ సంపెంగ గంధం బుద్ధిలేని భ్రమరను తరిమె
ఏటి పద్మాలు "అహం" లేక సూర్యునికి తలొంచె
మేటి చంపకాశోకపున్నాగ పూజచేసే శివాని!

శివునికై శివమెత్తె "ఈశ్వర" నామధేయులు
సాయపడ నలువురు పలికేరు 'శివ' నామం!
'శివుడే నీలోన' 'నావాడే'! పలికేరు సతులు
"ఈశ్వర" సంవత్సరమే పార్వతీపరమేశులు
సాయిలక్ష్మి నమస్సులివే పార్వతీ పరమేశా!

–'సాయిలక్ష్మి'
Lexington, KY

(ఈశ్వర నామసంవత్సరం పార్వతీపరమేశ్వరుల సంగమం. ప్రకృతి పురుషుల కలయికతో ఎప్పుడూ ఆనందంగా అభివృద్ధిపొందాలి. అభివృద్ధి చిన్నగా మొదలై పెద్దగా అవుతుంది. అది ఒకప్పుడు అహంకారంగా మారుతుంది. ఇంకా ఎక్కువ కావాలనే కోరిక మనస్సులో మొదలవగానే బుద్ధి దానిని సరియైనమార్గంలో పెడుతుంది. అహంకారం నెమ్మదిగా తగ్గుతుంది. చంపకం – సర్వాకర్షణ అనే జాగృతి, అశోకము – దుఃఖరాహిత్యము, పున్నాగ – జన్మరాహిత్యము – కొరకు శివ వైరాగ్య లక్షణాలు పెరుగుతాయి. దానికి తోడు ధర్మం, మోక్షమునకు కోరిక (కోరిక) అర్థం (ధనము) వాటంతటమే తోడవుతాయి. శివనామం జపించగా ప్రకృతి తత్వాన్ని జయించే దైవత్వం ఈశ్వర తత్వం మనలోనే ఉందని తెలుస్తుంది.

# తెలుగు జ్యోతి

************************************

సంపుటి:14 జూన్ 1997 సంచిక:6

************************************



**Board of Trustees 1996 & 1997**

President
Dr. Rama K. Jonnada
77 Hillcrest Ave.
Morristown, NJ 07960
Ph. (201) 267-1764
FAX (201) 455-0874

Secretary
Mr. Raghav Ponnaluri
450 West End Ave. #48
No. Plainfield, NJ 07060
Ph. (908) 668-1362

Treasurer
Mr. Seshu Tatikola
Ph. (908) 238-1681
FAX (908) 613-8842

**Committees**

Social Programs
Dr. D. Srinivasa Rao
Ph. (914) 838-0840
E-mail: dsr@vnet.ibm.com

Telugu Jyothi Publishing
Mr. Diwakar Peri
Ph. (908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Dr.
Piscataway, NJ 08854
Ph. (908) 463-0876
FAX (908) 463-1221
E-mail: Kidambi1@aol.com

**Associate Editor**
Dr. Murty P. Bhavaraju
1061 Vail Rd.
Parsippany, NJ 07054
Ph. (201) 334-4586
FAX (201) 334-9086
E-mail: murtypbhavaraju@worldnet.att.net


ముఖచిత్రం:

గృహస్థాశ్రమం

## మామాట

గత మూడునెలలుగా మూర్తిగారు తెలుగుజ్యోతిని రసోస్ఫుటకంగా ప్రజ్వలింపచేశారు. వారికి అభినందనలు. ప్రతిసంవత్సరములాగే ఈ సారికూడా ఆంధ్రజ్యోతి, రాజాలక్ష్మి ఫౌండేషన్ వారితో కలిసి మనం కథల, వ్యాసాల పోటీని జరుపుతున్నాము. (వివరాలు 19 వ పేజీలో). ఈ పోటీలను నిర్వహించడానికి సంవత్సరానికి సుమారు 1,000 డాలర్లు ఖర్చవుతున్నది. మొదట్లో చాలామంది సభ్యులు ధన సహాయం చేశారు. కానీ గత నాలుగు సంవత్సరాలుగా కే.వి.రావుగారు, శ్రీ రమణయ్యరాజాగారు మాత్రమే ఈ బాధ్యతను స్వీకరిస్తున్నారు. ఆంధ్రదేశంలోని రచయితలను ప్రోత్సహించడమేగాక, వారి రచనలద్వారా మనకు దూరమౌతున్న మన సంస్కృతి, నవీనకాల పరిస్థితులు మనకు తెలుస్తాయి. శాశ్వతనిధి నొకదానిని ఏర్పాటుచేయగలుగుతే ఈ పోటీలను మనం శాశ్వతంగా నిర్వహించగలము. అదేవిధంగా తెలుగుజ్యోతికి కూడా నిధికావాలి. రానురానూ ప్రచురణఖర్చులు, తపాలా ఖర్చులు ఎక్కువవుతున్నాయి. పాఠకులు తగిన సహాయం చేయగలరని ఆశిస్తున్నాము. వ్యాపార ప్రకటనలు కూడా ఎక్కువకావాలి.

జూలై మూడవతేదీన మరో తానా మహాసభలు లాస్ ఏంజలీస్‌లో జరుగబోతున్నాయి. మళ్ళీ వచ్చిపోయే కళాకారుల హడావిడి. అయితే వాటిని నిర్వహించడం వల్ల మనకు కానీ, మన పిల్లలకుకానీ ఆర్థిక,వర్తక,సాహితీసాంస్కృతిక, విద్యావిషయక వ్యవహారాలలో సహాయం లభిస్తున్నదని ప్రశ్నిస్తే జవాబు అంత సులభంగా కనపడదు. అయితే మూడురోజులు రకరకాలైన వినోదకార్యక్రమాలను చూస్తూ పాత స్నేహితులను కలుసుకుని, కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ గడుపుదాం అనుకుంటే ఇది మంచి అవకాశం. వీటి భావం అదేనేమో!

ఈ మధ్య కొంతమంది యువతరం వాళ్ళ నడవడికలో, వారి మాటలలో – మంచి కుటుంబంలో, మంచి వాతావరణంలో పెరిగిన వాళ్ళల్లోకూడా – కొంచెం అపశృతి కనబడుతోంది, వినబడుతోంది. మనం మన వ్యాపకాలలో పడిపోయి పిల్లలను ఒక కంట కనిపెట్టకపోవడం లేదేమో! మన వ్యవస్థలోనూ, సంస్కృతిలోనూ యువతరానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. మరి మీరేమంటారు?

ఇట్లు, మీ నేస్తం....... కి.ర.


**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**450 Westend Ave. #48, No. Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి


## విషయసూచిక


1. From the President......... 3
2. ఈశ్వర... గేయం...సాయిలక్ష్మి 3
3. మామాట.......... 4
4.. హైదరాబాదులేఖ......ముదిగొండ శివప్రసాద్..... 5
5. 20 Questions....Bharati Kalasapudi..... 7
6. ఊకదంపుడు...బహుమతి కథ... వల్లూరి శివప్రసాద్ 8,9
7. సదా నీ సన్నిధిలో..గేయం..శోభ చెరుకూరి... 9
8. సారస్వత సమూహము.... నివేదిక... 11
9. వలయం....కథ....సుదేష్ణ.. 12-15
10. తెలుగుఅక్షరాలు..వ్యాసం..వేమూరి వేంకటేశ్వర్రావు 16,17
11. Yester years...poem... Bulusu Lakshman.... 17
12. మెఱపులు....వేమూరి వేంకటరామనాథము... 20,21
13. ఈశ్వర ప్రతీక...పద్యములు..మాడుగుల భాస్కరశర్మ.. 21
14. Food for thought...Murty Bhavaraju...... 23
15. అమెరికాలో తెలుగువెలుగులు...గేయం..శ్రీనివాస్.. 23
16. స్నేహ..కథ...పులవర్తి రామారావు...... 24,25
17. షడ్రుచుల ఉగాది..గేయం..శాంతికుమార్..... 25
18. పితృదేవోభవ...గేయం...సుప్రభ.... 25
19. శాతవాహనవైభవం...నివేదిక..... 27
20. పసిహృదయాలు...కథ...ఆర్కాటు వెంకటరమణ...... 28,29
21. Miracles of Mother Teresa...Veena Chitturi.... 30,31
22, పలుకు-పథము...వ్యాసం..గంగరాజు సంధ్యాప్రసాద్... 33
24.. ఇరవైశతాబ్దపు కవులు..వ్యాసం...కల్లూరి శ్యామల.... 34,35
25. Matrimonials..... 36
26. సత్యవాణి...నీతిపద్యములు..శంకరమంచి శ్యాంప్రసాద్ 37
26. Answers to 20 Questions..... 37
27. Application Form..... 38


*********************************************

**Editorial Committee**

We are in the process of reorganizing this committee.

*********************************************

**Advertisement Donations**

Inside full page: $300; Half Page: $175; Quarter Page: $100; Business Card: $50 per year. Please call the editor for cover page ads. Our year is usually from January to December, but we can prorate the rates for part year.

*********************************************


The views expressed in the articles published in this magazine are those of the authors and not necessarily of the editors or the Telugu Fine Arts Society.


*********************************************


We acknowledge with thanks Mr. Thotakura Raghu, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.


*********************************************

# హైదరాబాదు లేఖ – జూన్ 1997

సోనియా గాంధీ రాజకీయ రంగప్రవేశంతో భారత దేశ రాజకీయాలు మళ్ళీ ఊపునందుకున్నాయి. ఐ.కె.గుజ్రాల్ తెలివైనవాడే అయినా, ఆయనకు తనకంటూ ఒక రాజకీయ ముఠా లేని కారణంగా ఎన్నాళ్ళు పదవిలో ఉంటాడో చెప్పటం కష్టం. సెప్టెంబరు తరువాత ఎన్నికలు జరుగుతాయని హైదరాబాదు జ్యోతిష్కులు చెప్పారు. (ఆ నెలలో రెండు పెద్ద గ్రహణాలు వస్తున్నాయి. వాటి ప్రభావం అన్ని రంగాల మీదా పడుతుందట.) రాష్ట్రంలో మద్యం మళ్ళీ కాలువలై ప్రవహిస్తున్నది. 'జన్మభూమి' పేర ముఖ్యమంత్రి చేపట్టిన రెండవ విడత కార్యక్రమానికి అంతగా స్పందన రాలేదు. బీహార్‌లోని గడ్డి కుంభకోణం (950 కోట్లు) లో చిక్కుకున్న ముఖ్యమంత్రి వల్ల కేంద్రప్రభుత్వానికే ప్రమాదం ఏర్పడుతున్నది. పరిస్థితులు ఇలా ఉండగా కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర (ఎగువ) డాం నిర్మాణం తలపెట్టి రాయలసీమకు నీరురాకుండా చేస్తున్నది–ఐతే రాజకీయ స్వార్థంతో ఆంధ్ర నాయకులు దీనిని అంతగా పట్టించుకోవడంలేదు.

స్వతంత్ర భారత స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని శ్రీ అద్వానీ పదిహేనువేల కిలోమీటర్ల దూరపు 'రథయాత్ర' జరిపారు. లోక్ సభలో మహిళలకు మూడవవంతు రిజర్వేషను బిల్లు ప్రవేశపెట్టారు. పి.వి. దాదాపు ప్రతివారమూ కోర్టులచుట్టూ తిరుగుతూనే ఉన్నారు–బోఫోర్స్ లో రాజీవ్ గాంధీ దోషి అని సి.బి.ఐ. చార్జిషీటు తయారుచేసింది.

తానా అధ్యక్షులు కొండలరావు గారు హైదరాబాదు వచ్చి లాస్ ఏంజెలెస్ లోని జూలై ఉత్సవాలకు జరుగుతున్న సన్నాహాలు వివరించారు. అకాల వర్షాల వల్ల ఎగుమతి చేసే మామిడి క్వాలిటీ దెబ్బతినడంతో మార్కెట్ బాగా దెబ్బతిన్నది–పైగా తుఫానుల మూలంగా మామిడిపంట రాబడి తగ్గింది. హైదరాబాదు ఎండాకాలంలో చిరపుంజిగా మారింది. ఎండాకాలంలో ఐదు అడుగుల పొడవు మూడు అడుగుల వెడల్పు గల వడగళ్ళు పడటం లోగడ మనం విన్నామా? కాని ఏప్రిల్ నెలలో తెలంగాణా లోని వర్షాలలో పడ్డాయి. తపోవన్ ఆధ్యాత్మిక సంస్థ అధ్యక్షులు వేములవాడ జగన్నాథరావు గారి 86వ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఆ సందర్భంగా శ్రీ కె. రామకృష్ణారావు గారు అన్నమాచార్య సంకీర్తనాసమారాధన నిర్వహించారు. వైశాఖ పూర్ణిమ నాడు రాష్ట్రమంతటా అన్నమాచార్య జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. తమిళనాడులో కల్కి భగవాన్ ఉపాసనాకేంద్రాల మీద పోలీసుల దాడులు, అరెస్టులూ సాగుతున్నాయి. హైదరాబాదులో శ్రీవత్స స్వాధ్యాయ సమితి ఆధ్వర్యంలో భగవత్ రామానుజుల వారి జయంతి వైభవంగా జరిగింది–ఈ సంవత్సరం శంకర జయంతి–రామానుజ జయంతి ఒకేరోజున రావటం విశేషం–ఆచార్య కె.రామానుజాచార్యుల వారు రచించిన రామానుజుల వారి జీవిత చరిత్ర ఈ సందర్భంగా ఆవిష్కరింపబడింది. ప్రజ్ఞాభారతి అనే సంస్థ ఆధ్వర్యంలో ఇండో–ఇజ్రాయిల్ ఫ్రెండ్‌షిప్ సొసైటీ వారు ఇజ్రాయిల్ లో 49 వ వార్షిక మహాసభను హైదరాబాదులో పెద్ద ఎత్తున జరిపారు.

సీనియర్ కమ్యూనిష్టు నాయకుడు జి.ఎల్ల మందారెడ్డి కన్నుమూశారు. ఇంటర్ మీడియట్ పేపర్లను రహస్యంగా వివిధ విద్యా సంస్థలకు కొన్ని లక్షల రూపాయలకు అమ్మిన కోడె రామబ్రహ్మం పోలీసులకు లొంగిపోయాడు. ప్రశ్నా పత్రాల అమ్మకం నేడు మంచి వ్యాపారం!!

ఇక చలన చిత్ర రంగానికి వస్తే పరిస్థితి మరీ దయనీయంగా ఉంది– హేమాహేమీలు నటించిన, నిర్మించిన చిత్రాలు బాక్సాఫీసువద్ద ఫ్లాప్ అవుతున్నాయి–కుటుంబ గౌరవం, అరుణాచలం, వీడెవడండి బాబు, ప్రియ రాగాలు వంటి చిత్రాలు దెబ్బతినడం పరిశ్రమను క్రుంగదీసింది. ఎమ్.ఎస్. రెడ్డి గారి బాలల రామాయణం సక్సెస్ అయింది. వీటన్నింటికీ ప్రధాన కారణం టి.వి. ఎఫెక్ట్–రెండవది పరిశ్రమలో ప్రతిభావంతులు లోపించడం!! ఎస్.వి. కృష్ణారెడ్డి అనే యువ దర్శకుని చిత్రాలు విజయవంతం అవుతున్నాయి. ఎగిరే పావుమా, ఆహ్వానం అనే రెండు చిత్రాలు వీరివి ఇటీవల సక్సెస్ అయినాయి. వచ్చేనెల మరిన్ని విశేషాలతో కలుద్దాం. అందాకా సెలవు. ప్రమతో....

మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పిహెచ్.డి, 2–2–647/152 బి, సెంట్రల్ ఎక్సయిజ్ కాలనీ, హైదరాబాదు–500 013, ఇండియా.


Tel:(212) 888-3900

Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**Vaikunta Murty Gulivindala**
*President*

**(800) 469-5592**

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

***STOCKS & BONDS**
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

*Accounts Insured up to $50 million*

*Clearing Agent*
*Pershing/DLJ Secutities*

*Traders and Broker Inquiries welcome!*

1296/1197

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- **Business** ✦ **Executive**
- **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

**RETIREMENT PLANS**

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

**INVESTMENT PRODUCTS**

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

**ANNUITIES**


- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.



"త్రికరణ శుద్ధిగా నమ్మేదాన్ని, ఆచ రించేదాన్ని మాత్రమే చెప్పాలని నీ ఉద్దేశమా? ఉపన్యాసకుడిగా రాణిం చాలంటే నిర్వాహకుల కమిట్ మెంట్ మాత్రమే దృష్టిలో పెట్టుకోవాలి. ఆయా సభలకొచ్చే ప్రజల అభిరుచిని ఎరిగి జనరంజకంగా మాట్లాడాలి. ఏదో ఒక కమిట్‌మెంట్‌తో వుంటే అన్నిరకాల ప్రజలకు దగ్గరయ్యేదెలా?" అంటూ ధర్మసూక్ష్మాన్ని నాకే వివబ డేలా ఉపదేశించాడు రంగారావు.

అంత గొప్ప ఉపన్యాసకుడి ముందు, సామాన్య సభికుడిని నేనేం మాట్లాడగ లను చెప్పండి!




శంకరావు తొమ్మిదో అంతస్తులోను, రామనాథం రెండో అంతస్తులోను ఉన్నారు. ఇద్దరివీ బాచిలర్స్ క్వార్టర్సే. ఓపిక వున్నప్పుడు వండు కొనేవారు - లేకపోతే హోటల్ కెళ్లి తినేవారు. ఉంటున్నది ఢిల్లీ కాబట్టి తమ జేబుకి సరిపడ్డ ఆహారశాల అందు బాటులో ఉండేది.

ఒక రోజున శంకర్రావు 'రామూ, రేపు నీకు సాంబారుతో గుత్తివంకాయ కూరా చేసి పెడతాను. నా చేతి వంట రుచి చూద్దువుగాని - పదకొండూ అయే టప్పటికి తప్పకుండా రా - వేడి వేడి గా తిందాం' అన్నాడు రామనాథంతో.

సరేనన్నాడతను. సరిగ్గా పద కొండు గంటల వేళ లిఫ్ట్ ఫెయిలవడం తో పాపం, శంకర్రావు కాచుకుని వుంటాడని అపసోపాలు పడుతూ, అన్ని అంతస్తులూ ఎక్కాడు.

తీరా చూస్తే తలుపుకి ఒక చీటీ అంటించి వుంది: 'ఇవ్వాళ ఏప్రిల్ ఫస్ట్, బ్రదర్.'

అలిసిపోయి వున్న రామనాథం వుక్రోషం పట్టలేక, 'నేను యిక్కడికి రాలేదు' అని ఆ చీటీ దిగువని రాసి, అన్ని అంతస్థులూ మళ్లీ దిగాడు.

—వివి సుబ్రహ్మణ్యం
న్యూఢిల్లీ-5

## సదా నీ సన్నిధిలో

"నైనం ఛిందంతి శస్త్రాణి నైనం దహతి పావక:
న చైనం క్లేదయంత్యా పోనశోషయతి మారుత:
(శ్రీ భగవద్గీత, 2.23)

నీవు మమతలు మూసి
జీవితం తుది గీత గీసి
ఒక్కక్షణంలో
భువినుంచి దివికేగినా
నీ యానం శాశ్వతమైనా
నీ నిలకడ నిల్చిపోయింది
ఆ యింట్లో ఆ వ్యక్తుల
మనసులలో మమతలలో

నీ మమతలనే చూశాను
నీ తనయుల హావభావాలలో;
నిన్ను నమ్మిన భాగస్వామిని
అనంత స్మృతి వాక్యాలలో.

నేను విన్నాను
ప్రతిధ్వనించే నీ హృదయస్పందన
కేరుకేరుమని కేరించే నీ
మనుమని పసి కలకలలో;
అన్ని మూలలా కదలు నీ కనుల
జాగరూకతలు ఒదిగి ఉన్నవి
నీ కోడళ్ళ అతిథి సన్మానంలో.


అదిగో
ఆ పచ్చని వనమూ
ఆ పండిన పండూ
స్మృతికి తెచ్చినవి నీ
మృతిలేని గతిని.

–శోభ చెరుకూరి
Turlaq

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.




U.S. MORTGAGE LENDERS INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

## MURTHY YERRAMILLI

YOUR COMMUNITY REALTORS AT

## WEICHERT REALTORS ®


908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



$ave $50,000 to $100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

908-297-0200 CALL: 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

# సారస్వత సమూహం

–వేమూరి వేంకటరామనాధం, Piscataway, NJ

## 26, ఏప్రిల్ – 1997

తెలుగు కళా సమితి అనుబంధమైన సారస్వత వసమూహం అయిదవ సభ శ్రీ కృష్ణా సుజాత వేమూరి ల యింట్లో 26 ఏప్రిల్ 1997 న జరిగింది. సుమారు ముప్పదిమంది వచ్చారు. సభారంభం ప్రభ–ఉషల శ్రావ్యగానంతో ప్రారంభమయింది.

మొదటి గమనార్హ విషయమేమంటే, సమావేశమయ్యే వ్యక్తులు సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. (ఆనాడు మిగత చోట్ల ఉన్న 'పోటీ' సమావేశాలవల్ల ఇంకా వచ్చినవారి సంఖ్య తగ్గిందని గుర్తుంచుకోవాలి.)

రెండవది: మనం ఇంతవఱకు సాముదాయకంగా ఎఱుగని క్రొత్త రచయితల ఉత్సాహం స్పష్టంగా విశదమవుతోంది. వారు 'క్రొత్త'యే కాని 'తక్కువ' వారు కాదని వారిని విన్న వారందరకు విదితమయింది.

మూడు : ఆ సభలో పద్యాలు, గేయాలు, వచన కవిత్వం, వ్యాసాలు (ముఖ్యంగా సారస్వత విమర్శలు) వెలువరించబడినాయి. సుప్రభ 'మధుమాసం' వంటి చక్కని గేయాలు వినిపించింది. శాంతి కుమార్, పులవర్తి తమ వచన కవిత్వం చదివారు. జననీ తన ఆశుగేయం (విశిష్ట ఫణితిలో – చదవటం కాదు, అల్లటంలో) వినిపించింది. అప్పాజోస్యుల సత్యనారాయణ జాషువా కవి వ్రాసిన 'ముంతాజ్ మహల్'ను రసస్ఫోరకంగా వ్యాఖ్యానించారు. రాధికా శాస్త్రి మనుచరిత్ర మీద చక్కని శైలిలో విమర్శ వినిపించింది. వడపర్తి కుమార్ శ్రీ కాసు పురుషోత్తం వ్రాసిన సీస పద్యైక శతకం వ్యాఖ్యానించారు. కలశపూడి శ్రీనివాస రావు శ్రీపానుగంటి లక్ష్మీనరసింహం ఎన్నో ఏళ్ళ క్రింద వ్రాసిన 'సాక్షి ' (జంఘాల శాస్త్రి గారి బ్రహ్మాండ ఉపన్యాసాలలోని ఒక శీర్షికను తీసుకొని , 'తెలుగు నాకు రాదు అంటారు') కలశపూడి శ్రీనివాస రావు చాలా సులభ శైలిలో క్లుప్తంగా చిత్రించారు. వేమూరి వేంకట రామనాధం 'తిరుపతి యాత్ర' అన్న వృత్తపద్యాలు, 'అన్నీ పూలే' అన్న గేయం వినిపించారు. విస్సావఝ్ఝల ప్రభాకర్ 'పోలికట' అన్న విషయంపై సారస్వత దార్ఢ్యం గల ఉపన్యాసం చేశారు. అలంకారాలలో గల సౌందర్యాలను విశదీకరించారు. పరిణం శ్రీనివాస రావు ఇక్కడ తెలుగు సమాజానికి సేవ చేసినవారిని గుర్తిస్తూ ఒక గేయం చదివారు.

ఈ రచనలను 'తెలుగు జ్యోతి'కి పంపేప్పుడు క్రింద 'సారస్వత సమూహంలో చదివినది' అని తప్పక చేర్చవలెనని సభ్యుల దృఢ అభిప్రాయం వెలిబుచ్చారు.

నాలుగు:తెలుగు జ్యోతి ని గూర్చి అనేక అభిప్రాయాలు సభికులు వెల్లడి చేశారు. ప్రప్రథమంగా అది చక్కని పత్రిక అని, దాని సంపాదక వర్గానికి (ముఖ్యంగా రఘునాథ్, భావరాజు మూర్తి, వారి సహధర్మచారిణులు ప్రభ, భారతి) అందఱు సంపూర్ణ అభినందనలు, కృతజ్ఞతలు అందించారు. పత్రికలోని వస్తువును గుఱించి ఒకటి, రెండు ముఖ్య సూచనలు వెలువడినాయి. అమెరికా రచయితల పాలు – ఇండియా నుండి వచ్చే వాటికన్న ఎక్కువ చేయాలి. ప్రతి సంచికలోను వ్యాస, కథా, పద్య, గేయ నిష్పత్తిని గూర్చి వీలయినంతగా ఆలోచిస్తుండాలి. కొన్ని రచనలు బాగున్నాయి కాని కొంచెం మార్పులతో ఎంతో ఎక్కువగా రాణిస్తాయి, కాబట్టి రచనలను నిర్మాణాత్మక దృష్టికి లోను చేసి ప్రచురించాలి. సంపాదకులిద్దరికి సాయం ఒనగూర్చడం అవసరం కాబట్టి పద్య, గేయాలను, వ్యాసాలను, కథలను వివిధ సారస్వత మిత్రులకు పంపి వారి నిర్మాణాత్మకమైన మెఱుగులను గమనించి సంచికను ప్రకటిస్తే బాగుంటుది. రఘునాథ్, భావరాజులకెంతో సాయం చేసినవాళ్ళ మవుతాము. అయితే యిందులోని కష్టసుఖాలను అనుభవోజ్ఞులయిన వారిద్దరు, మిగత మిత్రులు జాగ్రత్తగా పరిశీలించ వలసి వుంటుంది.

అయిదు : ఈ సభలో వెనుకటికన్న ఎక్కువగా సభ్యుల రచనలపై, ఉపన్యాసాలపై, నిర్మాణాత్మక విమర్శలు వెలువరించ బడినాయి. రచయితలు అవి సుహృద్భావంతో స్వీకరించారు. ముందు ముందు వారిలో కొందఱు ఏయే విధంగా తమతమ ప్రత్యేక–అభిమత–శాఖలలో పరిశ్రమించి, ఈ సమూహం భావి సభ్యులలో పాల్గొన వచ్చునో, అన్న విషయంపైకొంతగా సభానంతరం, భోజనాత్పూర్వం జరిగిన గుసగుసలలో చర్చలు జరిగాయి. ఇది ఈ సమూహం యొక్క ఫలమంతమైన ప్రయోజనాలలో ఒకటి.

ఈ సారస్వతం మోజులో ఒక విషయం మఱువరాదు. ఆ నాడు కృష్ణ వేమూరి జన్మదినం కూడ కలిసి వచ్చింది. సభికులందఱు అతనికి శుభాకాంక్షలు తెలిపారు. అతనికి తెలియకుండా కప్పి పుచ్చిన 'కేకు' సల్లాపం వినోదంగా జరిగింది.

ఆనాటి కార్యక్రమం ప్రభల అరుణ పాటతో ('మా తెలుగు తల్లికి') మధురంగా ముగిసింది.

## 24 మే 1997

1997 మే 24 న జరిగిన సభ శ్రీమతి వసుంధర కలశపూడి వ్రాసిన స.మ.త. అన్న కథతో ప్రారంభ మయింది. చర్చలలో, అది చాల గంభీరమైన భావముతో, ఉదాత్తమైన శైలిలో వ్రాయబడినదని, సంభాషణలు కొన్ని ఇరికించినచో రచయిత్రి యీయదలచిన సందేశం మఱింత అందంగా వెలువడుతుందని, కమ్యూనిజంను గూర్చిన ఉద్దేశ్యములు నేటి వాస్తవిక పరిస్థితులలో కొంత మార్పు చేయటం గుఱించి ఆలోచించవలెనని, సూచనలు చేయబడినాయి. శ్రీభావరాజు మూర్తి 'అతి మంచి ప్రమాదం' అన్న చక్కని వ్యంగ్య వ్యాసం వినిపించారు. శ్రీమతి సుప్రభ 'గతావలోకనము, 'మానస గీతము', 'కవితా వాహిని', 'పూలు', అన్న గేయాలు చదివారు. శ్రీ ఒరుగంటి 'సృష్టి 'అన్న గేయం చదివారు. బరువైన కవితా వస్తువు అవటం చేత దానిని తిరిగి చదివి కొంత వివరించమని సభికులు కోరారు. శ్రీ వేమూరి వేంకట రామనాధం 'కల' అన్న కంద పద్య ఖండిక చదివారు. ఇందులోని ఊహను గూర్చి శ్రీమతి లక్ష్మీ బండ్లమూరి చేసిన సలహాలోని సార్థక్యం గుఱించి కొంత చర్చ జరిగింది. శ్రీ పులవర్తి రామారావు 'న్యూజెర్సి సభాంగణం'అన్న గేయంలో తెలుగు కళా సమితి, యీ సమూహము చూపుతున్న సారస్వతాభిమానం ప్రశంసించారు. శ్రీ కృష్ణ కొచ్చెర్లకోట 'మెడికో ప్రేమ' అన్న గేయం, వైద్య సాంకేతిక పదాలను చాతుర్యంతో దైనిక ప్రసంగంలో ఇమిడ్చి చదివారు. శ్రీ శాంతి కుమార్ 'కాలుష్యపు లక్షణాలు' అన్న గేయంలో కలుషిత జీవనం సూక్ష్మంగా సూచించారు. శ్రీమతి జనని కృష్ణ 'Poverty in the midst of plenty' అన్న శీర్షిక క్రింద ఈ భావం వివిధ నేపథ్యాలలో ఎలా వివరించ వచ్చునో చూపారు. ఈ శీర్షికకు తెలుగులో 'కలిమిలోలేమి' అనవచ్చునని సూచన చేయబడ్డది. శ్రీ విస్సావఝ్ఝల ప్రభాకర్ నవరసముల మీద ఉపన్యాసించి ఉదాహరణ ఉచితములైన పద్యాలను శ్రావ్యంగా చదివి వినిపించారు.

సభానంతరము, భోజనకాలంలోను, సభ్యులు నాటి రచనలను గుఱించి పరస్పర సంభాషణలలో మాట్లాడుకున్నారు. జనని, కృష్ణలు ఏర్పరచిన విందు రుచికరంగా ఉంది.

ఈ మాటి సభ తేది జూన్ 22, 1997 – 12:30 (భోజనం) నుండి 4:30 వఱకు Mountain Lakes Public Library, Mountain Lakes, NJ లో జరుగుతుంది. Interested people please call Murty Bhavaraju at 201/334-4586 for directions.

# వలయం



బేగం పేట ఎయిర్ పోర్టులో దిగిన వారిజకు అలసటగా ఉంది. జనవరి నెల కాబట్టి ఎండలు ఎక్కువగా లేవు. మేరీలాండు నుండి న్యూయార్కుకు--అక్కడ నుండి బొంబెకు వచ్చి బొంబేలో కనెక్టింగు ఫ్లైటు తప్పిపోయి రాత్రంతా ఎయిరు పోర్టులో లగేజ పక్కన పెట్టకుని కూర్చుంది.

"రవిని బొంబెకు రమ్మంటావా?" అని తల్లి అడిగినపుడు వద్దనింది. ఎంతకీ గమ్యం రాదేమా! అని విసుగొచ్చింది. బేగంపేట ఎయిరు పోర్టులో దిగాక ఇంటికి చేరినంత సంతోషం ఒకవైపు, గజిబిజి గీతల్లాంటి అరుపులు మరో వైపు చిరాకేసింది వారిజకు. కూలీలు ఉండటం మన భారతీయుల అదృష్టం. ఎముకల గూడులా ఉన్నా ట్రాలీలో పర్వతంలా పేర్చి తోసుకు పోతున్నాడు ఒక కూలి. ఆ వెనకే హుషారుగా కబుర్లు చెప్పుకుంటూ నడుస్తున్నారు ఇద్దరు ఆజానుబాహువులు. ఆ సీనులో బాలెన్సు లేని ఫీలింగు వచ్చింది వారిజకు. సామానుతో ఎయిరుపోర్టు లోంచి బయటకు రాగానే- అమెరికాలో ఫండు రెయిజింగు వాళ్ళు వదలకుండా పదేపదే అడిగినట్లు- టాక్సీ వాళ్ళు మాట్లాడుతూనే సూటుకేసు ఎత్తి పట్టు కుంటారు.

"మేడమ్! టాక్సీ ఇక్కడే ఉంది." ఒకడు.

"ఆగు భై" పక్క వాణ్ణి గదమాయించి -"అమ్మా! అంటున్న టాక్సి డ్రైవరుని తోసుకుని ముందు కెళ్ళ బోయాడు కూలి. కూలీవాణ్ణి కోపంగా చూస్తూ మరొకడు

"వారెవ్వా!! నీదేం జోరు నడిపిస్తున్నవురా! అమెరికా దొరసానోలె ఉంది. నాకారు నీటుగుంది రా మేడమ్."

అంతలో కాస్త నీటుగా కనిపించె మరొకడు, "మేడమ్! కమ్ దిస్ వే, ఐవిల్ టేక్ కేర్ ఆఫ్ ది లగేజ. జంగన్నా! మెరే అంబాసిడరు మె సామాను రక్‌దో భై."

వారిజ ఊపిరి తీసుకుని ట్రాలీ వెనకాలె నడిచింది. వస్తున్నాని చెప్తె రవి తప్పకుండా వచ్చేవాడె. ఏరోజు వచ్చేది చెప్పి తల్లిని గాభరా పెట్టడం ఇష్టం లేదు వారిజకు. తాను వచ్చే రోజు చెప్పినా బొంబేఫ్లైటు తప్పడంతో కంగారు పడ్డం తప్ప మరేమి లేదు. ఫోను చేయాలని అనిపించినా ఇంటికి వెళ్ళి తల్లి వళ్ళో వాలి పోవాలి. ఫోను చేస్తే కంగారుపడి అందరిని పిలుస్తుంది.

"కా జానా మేమ్‌సాబ్? ఢూయు హేవ్‌ది ఎడ్రసు మెడమ్?"

పుట్టిన పెరిగిన ఇంటి ఎడ్రసు కాగితం మీద ఉంటుందా! "మలక్ పేట రైల్వే స్టేషనుసే ఆగె చల్‌నా"అంటూ సీట్లో కూర్చుంది.

ఆ కూలీ "ఒక డాలరు ఇయ్యమ్మా" అంటూంటే వారిజ కళ్ళు పెద్దవి చేసి చూసి వాడికో పది రూపాల నోటిచ్చింది. "ఏ ఊరు నీది!" కసిగా అనుకుంటూ వాడెళ్ళి పోయాడు. ఇవన్ని చూస్తూంటె హోమ్ టౌనులో ఉన్నాననే మంచి ఫీలింగు వచ్చింది. ఇల్లు వదిలి ఆరేళ్ళయింది.

వారిజ హైస్కూలులో ఎంటరు అయిన యేడాదికే తండ్రి చనిపోయాడు. తల్లి, లలిత టీచరుగా పనిచేస్తూ వారిజకు ఏ లోపమూ తెలీకుండా యం.బి.ఎ. చదివించింది. పదేళ్ళు ఒంటరి జీవితంలో కూతురిని కంటిరెప్పలా కాపాడుకుంది.

"నేను అమెరికా వెళ్తాను" పట్టుదలగా అన్న వారిజ మాటలు విని లలిత మనసులో ఏదో వెలితి తొలిచింది, అయినా కూతురి కోరికను అర్థం చెసుకుంది. ధైర్యం ఇచ్చి, ఆశీర్వదించింది. చిన్ననాటి నుండి నీడలా ఉన్న స్నేహితురాలు సీమ అర్థం చేసుకుంది. వారిజ పట్టుదల తెలుసు. వారిజను ప్రేమిస్తున్న రవికి మాత్రం అర్థం కాలేదు. పెళ్ళి చేసుకుంటానని తన కోరికను చెప్పినా వారిజ మనసు మారలేదు. అర్థం అవని పజిల్‌లా అనిపించింది. రవి బాధ పడ్తుంటె సీమ మూళ్ళేక పోయింది. ప్రేమించిన రవిని బాధించి ఏం చెయాలని వారిజకు ఈ ఆరాటం!! రవి తనలోని ప్రేమను చూడ గలుగుతాడా! చాలా కాలంగా ముగ్గురూ క్లోజ ఫ్రెండ్సే అయినా రవి, వారిజ ప్రేమించు కున్నారని తెలిసిన నాటి నుండి రవిపై తన ప్రేమను బింకంగా గోడ కట్టుకుంది రవిలోనిబాధ తీసెయ్యడానికి సీమ ఏది చేయడాకైనా సిద్ధమే. వారిజ వెళ్ళి పోయాక రవి, సీమ ఒకరి కొకరు మిగిలి పోయారు. తరుచుగా లలితను విజిటు చేసేవారు. రెండేళ్ళ తర్వాత సీమ, రవి పెళ్ళి అయినట్లు తల్లి వారిజకు లెటరు వ్రాసింది. ఇప్పుడు వాళ్ళకి ఒక పాప, ఒకబాబు. లలిత కూతురిని ఎప్పుడూ-వెనక్కి రా-అని అడగలేదు. తానే రెండుసార్లు వెళ్ళి చూసి వచ్చింది. సమ్మరు సెలవులలో కూతురి దగ్గర గడిపి తృప్తి పడింది. ఈసారి సమ్మరు హాలిడెజలో రమ్మని వారిజ వేసె ప్లానును ఆపింది. పరదేశంలో ఒంటరిగా ఉన్న కూతురిని కంగారు పెట్టడం ఇష్టం లేక తన ఆనారోగ్యం గురించి చెప్పలేదు.

"అమ్మా! టికెట్టు పంపుతాను. స్కూలు సెలవలు మొదలవగానే రా."

టికెట్టు కొనడానికి సిద్ధమయినపుడు "నాకు వంట్లో బాగాలేదు. ఈసారి ఇక్కడే రెస్టు తిసుకుంటాను." అంది.వారిజ కంగారు పడిపోయింది.

"నువ్వొకసారి వచ్చి వెళ్ళు." ఒకసారి కూతురిని చూడాలనే కోరికనుచెప్పింది.వైద్యులు,మందులు తతంగం అంతా జరుగుతూనె ఉన్నాలలితకు తెలుసు భర్తనుండి పిలుపు వచ్చిందని.

"నేను వెంటనే వస్తాను. ఏమయింది? డాక్టరు దగ్గర కెళ్తున్నావా?"

"నేను బానే ఉన్నాను. వర్రీ కానక్కర లేదు. టికెట్టు బుక్ చేసుకున్నాక చెప్పు."

"వీలైనంత త్వరలో వస్తాను" వారిజకు ఏడుపు వచ్చింది. ఆలోచనల్లో ఉన్నా కళ్ళడు నీళ్ళతో నిండుకున్నాయి. టాక్సీ మలక్‌పేట వైపు మళ్ళింది. అంతా మారినట్లు ఉన్నా తాను పెరిగిన ఊరు అది. అంతస్థుపై అంతస్థు పెరిగి పోయాయి. జనం విపరీతంగా కనిపిస్తున్నారు. చిన్న పిల్లలా ఫీల్ అయింది వారిజ. రవిని పెళ్ళి చేసుకుని ఇక్కడే ఉండి పోతే-- ఇల్లు, పిల్లలుసంసారమూ హాయిగా ఉండేదేమో! కాని ఆ జీవితం తృప్తి నిచ్చేదా! కలలను వదిలేసేటంతగా రవిని ప్రేమించలేదు.రవికితల్లి, తండ్రి ఇంకా ఫేమిలీ బిజినెస్ బాధ్యతలు అన్నీ ఉన్నాయి. వారిజ కలలకోసము అతను డీటూరు తీసుకోలేడు. కలలు లాగిన వైపు నిరభ్యంతరంగా వెళ్ళి పోయింది.

తానొక బిజినెస్ టైకూన్ అయిపోతానని, లెదా కంప్యూటరు విజ్ అయిపోతానని కలలు కంది. నవ్వుకుంది తనలోనె తానె. ఈనాటి తన

జీవితం చూసుకుని గర్వంగా నవ్వుకుంది. మేరీలాండులో పార్టీ సప్లై స్టోరు తెరిచింది. ఒక సంవత్సరంలో దాని లాభాలు పెరిగి పోవడమే కాదు, వర్జీనియాలో ఫ్రేంచైజ్ కూడా ఇచ్చింది. కొన్ని మేరేజి ప్రపోజల్సు వచ్చినా ఇంకా ఏ నిశ్చయానికి రాలేదు.

"మనసుకి నచ్చిన వాడిని చూసినరోజు పెళ్ళి చేసుకుంటాను." ఆ రోజు ఎంతో దూరంలో లేదు అని పించింది. తల్లిని తన దగ్గరే ఉండమని ఎంత చెప్పినా "రిటైరయ్యాక చూద్దాంలే" అనేది. ఆ జాబు రిజైను చేసేసి తన దగ్గరే ఉంచుకోవాలి. ఆరోగ్యం ముఖ్యం. అమెరికా తీసికెళ్ళి అన్నీ చెకప్ చేయించాలి, అని ఆలోచిస్తూండగానే ఇంటి ముందు టాక్సి ఆగింది. వేగంగా కొట్టుకొనే గుండెతో తలుపు తట్టింది. తలుపు తీసిన పని పిల్లను దాటి ముందు గదిలోకి వెళ్ళింది. కుర్చీలో కుర్చున్న తల్లి లేచి

"వారిజా, వారిజా. వచ్చావా, నా బంగారు తల్లీ." ఆ పిలుపులో ఎన్ని స్వర్గాలున్నాయో మరి వారిజ కరిగి పోతూ గభాలున వెళ్ళి తల్లి చాచిన చేతుల్లోకి వాలిపోయింది. ఆ సంతోషానికి, ఆ క్షణానికి భాష్యం చెప్పరాదు. యుగ యుగాలుగా, తర తరాలుగా మానవత్వాన్ని కదిలించె ఆభావం అమరం చేసుకోవాలని ఎంత మంది ఆరాట పడ్తున్నారో!! భాష్యం లేని ఆభావంలో-ఆ బంధంలో ఆ తల్లి కూతురు ఎంత సేపు కాలాన్ని కరిగించారో తెలీదు. కన్నీళ్ళు నిరాటంకంగా రాలుతున్నాయి. చిక్కి పోయిన తల్లిని తనివి దీరా చూసుకుంది. ఆ కళ్ళ క్రింద నల్లటి నీడలు, ఆ బలహీనపు ఛాయలు, జుట్టు ఊడిపోయి మాడు అక్కడక్కడా కనిపిస్తోంది.మరొక్క సారి బిగి కౌగిలించుకున్న వారిజకు తల్లి అర్థం కాలేదు.

"ఎన్నాళ్ళ నుండి వంట్లో బాలేదు? నాకెందుకు చెప్పలేదు?" తల్లి స్థితి చూసి కన్నీరు ఆగుతుందా!! ఊహూ..వంట్లో బాగాలేదని మాత్రమే చెప్పింది, కాని మనిషి పూర్తిగా చిక్కిపోయింది.

"నువ్వు కంగారు పడతావని చెప్పలేదు." అంటూ లలిత కూతురిని లోనికి తీసికెళ్ళింది.

"స్నానం చేస్తావా? కాఫీ ఇవ్వనా? వస్తానని చెప్పలేదేం?"కూతురి తల వెంట్రుకలు సరి చేస్తూ అంది.

"అమ్మా! ఏమయింది? డాక్టరు రామానంద్ దగ్గర కెళ్ళావా?ఎవరు ట్రీట్ చేస్తున్నారు?" కళ్ళల్లో నీళ్ళు నిండు కున్నాయి. తల్లి, తండ్రి అన్నీ తానై పెంచిన అమ్మ బాధలో ఉంది. ఆ బాధను పెకలించి తీసెయ్యాలి. అమ్మను నవ్వించాలి. ఆ నవ్వు వెలుగులో ప్రపంచం ప్రకాశిస్తుంది. ఆ ప్రకాశంలోనె విజయ పతాకాలన్నీఎగురుతాయి. చాలా మంది అదే కోరుకుంటారు. కాని ఆలస్యమని తెలుసుకోలేరు.

"నాకు లింప్ గ్లాండ్సులో కేన్సరు ఉంది. రామానంద్‌గారే చూస్తున్నారు. అతని కొడుకు దినేష్ కూడా డాక్టరే. తండ్రి నర్సింగు హోమ్‌లోనె ప్రాక్టీసు చేస్తున్నాడు. వాళ్ళ నర్సింగు హోములో కేన్సరు థెరపీ సెంటరు కూడా ఉంది. అక్కడే కొన్నాళ్ళు ట్రీట్‌మెంటు తీసుకున్నాను. ఈమధ్య ఇంట్లోనె ఉండి మందులు తీసుకుంటున్నాను. దినేష్ ఇంటికి వచ్చి చూస్తుంటాడు."

పాలిపోయిన మొహంతో, కళ్ళుపెద్దవి చేసి చూస్తున్న వారిజకు గుండెల్లో బాధ మొదలయ్యింది.

"దినేష్ నీకు గుర్తున్నాడా? హైస్కూల్లో ఉన్నపుడు చూసి ఉంటావు. నీకంటె మూడేళ్ళు సీనియరట కదా." లోకాన్ని మరిచి ఇద్దరూ మాటలు చెప్పుకున్నారు.

"అమ్మా, స్టేట్సులో మంచి ట్రీటుమెంటు ఉంటుంది. అక్కడికి వెళ్దాం."

ఆరు నెలలనుండి రక్తం తాగేసిన కేన్సరు తననే తినేయ బోతోంది. "ఏ దేశంలో నైనా ఈ కేన్సరు ఇంతే కదమ్మా! పరదేశంలో నానా యాతన పడటం కంటే ఇక్కడ – మీనాన్న పోయిన చోటే పోవాలని ఉంది." ఏమీ చేయలేక పోతున్నానని కృంగి పోయె వారిజను ఓదార్చింది.

రామానంద్‌గారు వారిజ తండ్రికి ఫ్రెండు. ఆ స్నేహ భావంతో ఈనాటికి ఏ అవసరానికైనా ఆదు కుంటాడు. దినేష్ తండ్రిమాటకోసమెకాక అభిమానంతో వచ్చి చూసి మందులు అన్నీ చెప్పి పోతుంటాడు.

మరునాడు వచ్చిన దినేష్ ఫీచర్సులో ఎక్కువ మార్పు లేదు. బాలుడు యువకుడుగా మారాడు. వత్తుగా, వంకీల జుట్టు అలాగే ఉంది. తోడుగా నూనూగు మీసాలు.

"ఏమండీ లలితగారూ, ఎలా ఉన్నారు? హెల్లో వారిజా, బావున్నావా? చాన్నాళ్ళ తర్వాత చూస్తున్నాను. "నవ్వుతూ,పలకరింపులో ఒక విధమైన పెద్దరికము--నిశ్చలత కనిపించాయి. మాత్రలు, మందులు చూసి మార్పులు, చేర్పులు చెప్పాడు.

"కాఫీ తాగి వెళ్ళె టైముంది కదా!" లలిత సోఫాలో ఒరిగి కూర్చుంది.

"ఎందుకండీ మీకు శ్రమ"

"వారిజ తెస్తుంది. –వారిజా కాఫీ కలుపుతావా మనందరికీ. రామికి చెప్పు అది నీకు హెల్ప్ చేస్తుంది."

అమెరికా నుండి తెచ్చినబాక్లావా (గ్రీకు స్వీటు)ముక్కలు ప్లేటులో పెట్టింది. కాఫి వడబోస్తున్నపుడు తల్లి వచ్చి,

"నాకిప్పుడే వద్దు. అలసటగా ఉంది. ఓ అరగంట రెస్టు తీసుకుంటాను. మీరిద్దరూ తీసుకోండి." నిరసంగా బెడ్ రూములో కెళ్ళింది.

తల్లిఅల్లుతున్న శాలువా టేబులుపై నుండి పక్కన పెట్టి ట్రే అక్కడ పెట్టింది.

"రాగానే పని మొదలు పెట్టినట్లున్నారు."శాలువా చూస్తూ కాఫీ కప్పు అందుకున్నాడు.

"నేను కాదు, అమ్మ నిట్ చేస్తోంది. చాలా నీరసంగా ఉంది. అయినా ఏదో ఒకపని చేస్తుంది."అన్ని పనులు చేయొచ్చా అని అడుగుతున్న ధోరణిలో అంది.

"తనకి ఏది చేయాలనిపించి, చేయగలిగితే చేయనివ్వు" వారిజ వైపు పరీక్షగా చూస్తూ

"నీకు మీ మదరు చెప్పారా? చెప్తానన్నారు"

వారిజ గొంతు పెగుల్చుకుని "దేని గురించి?"

"ఆవడకి లింప్‌నోడ్సులో కేన్సరుంది."

"మిమ్మల్ని కొన్ని విషయాలు అడగాలి"

అడగండి అన్నట్టు చూసాడు. "కేన్సరు ఏ స్టేజిలో ఉంది? రేడియేషన్ థెరపీ ఇవ్వడం లేదా? లేక అంత ఎక్కువ లేదా?"

"కేన్సరు బాగా స్ప్రెడ్ అయింది. ప్రస్తుతము తనకు ఎక్కువ బాధలేకుండా ఉండాలని చూస్తున్నాను. థెరపీ ఇచ్చి చూసాము. ఈ స్టేజిలో అంత బాధ పెట్టడం అవసరమా!" నెమ్మదిగా, ఓదార్పుగా మాట్లాడే దినేష్ వైపు కృతజ్ఞగా చూస్తూ,

"ఎంత టైముంది?"

"ఖచ్చితంగా చెప్పలేను, కాని నా గెస్టిమేటు కొన్నినెలలే అనిపిస్తోంది."

ఖాళీ కప్పు టేబులుపై పెడ్తూ, "మీరు ఎన్ని రోజుల కోసము వచ్చారు?"
"రెండు వారాల కోసమని లీవు తీసుకున్నాను. నాకిదంతా తెలీదు."
కట్టలు తెంచుకుంది కన్నీరు.
వారిజ భుజం తట్టి, "అలా దిగులు పడకు. మీమదరుకు ఇలా కావాలని ఉంది. ఉన్న కొద్దికాలం ఆమెతో సంతోషంగా గడపడానికి ట్రైచేయండి."
దినేష్ వెళ్ళగానే కాఫీ తీసుకొని తల్లి దగ్గర కెళ్ళింది వారిజ. కూతురిని చూసి లలిత లేచి దిండును గోడకానించి ఒరిగి కూచుంది.
"చిన్నవాడైనా నిదానం, చేయి నైపుణ్యంఉన్న మంచి డాక్టరు. నా అదృష్టం ఇది. బజీ ప్రాక్టీసు అయినా మీనాన్న కాలంనుండి తెలిసిన వాళ్ళమని ఆపేక్ష. ఇంకా పెళ్ళి కాలేదు." కాఫీ తీసుకుని తాగింది.
వారిజ తల్లి మాటలు విని ముసిముసిగా నవ్వుకుండ ఉండలేక పోయింది.
"సీమను చూస్తావా?"లలిత అడిగిన ప్రశ్నకు వారిజ జవాబివ్వ లేదు.
"వాళ్ళు ఇక్కడికి దగ్గర లోనే ఉంటున్నారు. సీమ తల్లి చనిపోయి సంవత్సరంపైనే అయింది. తండ్రి తీర్థ యాత్రలకెళ్ళాడు." కాళీ కప్పుతో లేచి నిలబడి
"రవి ఎలా ఉన్నాడు?"
"బానే ఉన్నాడు. రోజా ఏదో ఒకసారి వచ్చి చుసి వెళ్తుంటారు ఇద్దరు. ఇప్పుడు బిజినెసౌ చాలా పెరిగింది. సీమ, రవి హేప్పీగానె ఉన్నారు."చిన్నగా అంది. "వాళ్ళను చూస్తే నీకు....."లైఫ్‌లో సెటిల్ కావాలనిపిస్తుంది, అనాలనుకున్నా అనలేక పోయింది.
"ఇవ్వాళ నీకు ఏం చేయాలని ఉంది?" వారిజ మాట మార్చేసింది.
"డబ్బాలలో ఫోటోస్ కొన్ని ఉన్నాయి అవి తీసి ఆల్బంలో పెట్టాలి" తల్లి అనగానే
""అలాగె పెడ్దాము."
మరునాడు మధ్యహ్నాము దినేష్ వచ్చాడు. లలిత నిద్ర పోయింది.
వరండాలో ఇద్దరూ కాఫీ తెచ్చుకుని కూర్చున్నారు.
"కుక్కను సేవ్ చెసింది గుర్తుందా?" అడుగుతూ వారిజ దినేష్ వైపు చూసింది.
"నాకింకా గుర్తుంది. రిక్షా తాకి ఒక కుక్క రోడ్డుపై పడుంటే నేను పరుగెత్తి దాన్ని ఎత్తుకోవాలని ట్రై చేసాను. ముట్టు కోగానే అది కుయ్యి కుయ్ మని ఏడవడం మొదలు పెట్టింది. దాని కాలుకి కట్టు కట్టి తెచ్చి ఈ వరండాలో ఆ కుక్కనుఆ బుట్టలోపెట్టి వెళ్ళావు." నవ్వింది.
"చచ్చి పోయిందని దాన్ని చూడగానే ఏడ్చావు" దినేష్ గుర్తు చేసాడు.
"అవును. ఆ తర్వాత ఐదెళ్ళ వరకు బతికింది." వారిజకు ఆనాటి బాలుడు దినేష్ తనకళ్ళు తుడిచి సముదాయించడం గుర్తుకొచ్చింది.
"దినేష్ ఏం చెయ్యాలి నేను? అమ్మని తీసెకెళ్ళి ట్రీట్‌మెంటు ఇప్పించాలనుకున్నాను, కాని చాలా కొద్ది టైముంది అంటున్నావు. అన్నీ వదిలేసి ఇక్కడికే వచ్చేయనా?"
మిరపకాయ బజ్జీ ఒకటి తీసికొని కొరికి వెంటనే "వాటర్..వాటర్.."
పక్కనే ఉన్న గ్లాసుడు నీళ్ళు గటగటా తాగేసి "చాలా కారంగా ఉంది."అన్నాడు.
"ఇది తీసుకో" అని కిట్‌కేటు చాకలెటు ఇచ్చింది.
"నువ్వేం చేయాలనేది నువ్వే డిసైడ్ చేసుకోవాలి" చాకలెటు ఒక బైటు తీసుకొని "ఏది చేసినా తరవాత రిగ్రెట్స్ వద్దు."
దినేష్ వెళ్ళిన తర్వాత చాలా సేపు ఆలోచించింది. అమెరికాలో ఎపార్టుమెంటు ఖాళీ చేయాలి.ఆ రెండు స్టోర్సు ఎవరికైనా హేండోవరు చేయాలి. ఎంతో కష్టపడి సంపాదించింది, ఇక్కడే ఉండిపోవాలంటె- అదంతా డిస్‌పోజ్ చేసేయ్యాలి ..అమ్మను వదిలి వెళ్ళలేదు. వెళ్ళిపోతె జీవితమంతా రిగ్రెటు కావాలి.ఆలోచనలు తరంగాలుగా కదులుతున్నాయి.
మరునాడు తల్లి రెస్టు తీసుకుంటున్నపుడు సీమ ఇంటికెళ్ళింది.
నాలుగేళ్ళచిన్నబాబు తలుపు తీసి,
"డాడీ లేదు. మమ్మీతో మాట్లాడు" అంటూ పర్మిషను ఇచ్చాడు. వారిజ లోన అడుగు పెట్టింది. వరండాలో నిలబడిన సీమ కాలు వాటేసుకుని మరీ చిన్న పాప. వెనక్కి తిరిగిన సీమ
"వారిజా! ఓ వారిజా!!" అంటూ గభాలున వచ్చి వాటేసుకుంది. ఇద్దరూ గట్టిగా హత్తుకు పోయారు. కాళ్ళు వాటెసుకున్న పాప ఏడుపు అందుకుంది. పాపను పక్కకి జరిపింది సీమ. "ఎలాఉన్నావు!!" ఇద్దరూ ఒకేసారి మాట్లాడారు. సీమలో పెద్దరికం, మొహంలో కళ వెలుగుతోంది.
వారిజ సీమ చేతిని తన చేతిలోకి తీసుకుని,
"మీ గురించి తెలిసాక నాకు చాలా హేప్పీగా ఉంది. మీరిద్దరూ హేపీగా ఉన్నారని నిన్ను చూస్తేనే తెలుస్తోంది."
"అవును వారిజా, మేము చాలా హేపీగా ఉన్నాము." నిశ్చలంగా చెప్పింది సీమ. ఆ కళ్ళల్లో తృప్తి.
"రవికి ఇప్పుడే ఫోను చేసి సర్‌ప్రైజ విజిటరుని చూడ్డానికి రమ్మంటాను. గెస్ చేస్తాడేమో, నిన్నంతా నీ గురించే మాట్లాడు కున్నాము."ఓ నిమిషం తర్వాత ఫోను పెట్టేసి, "వస్తా నన్నాడు" అంటూ పకోడి మిఠాయిలు డబ్బాల్లోంచి తిసి ప్లేటులో పెట్టింది. అవన్నీ ఏమి చేయకు, కూర్చో వారిజ అంది.
వారిజకు తాను, రవి విడిపోయే ముందు మాటలు గుర్తు రాసాగాయి.
కాసేపట్లో రవి వచ్చేసాడు. కూతురిని ఒక చేతిలో ఎత్తుకుని మరో చేతిలో బాబుని పట్టుకుని,
"వారిజ ఆంటీతో మాట్లాడుదాం పదండి." అంటూ దగ్గరగా వచ్చి
"హెలో వారిజా! ఎలా ఉన్నావు? జెట్‌లాగు నుండి రికవరయ్యావా?
"ఆత్మీయంగా పలకరిస్తూ వారిజను చూస్తున్నాడు. వారిజ కూడ రవిని చూస్తోంది. ఆ చూపుల్లో పలకరింపు పరామర్శలున్నాయి. తొణుకు లేదు, వణుకు లేదు.
"ఏమీ మారలేదు, అలాగె ఉన్నావు." అంటూ పక్కన కుర్చీలో కూర్చున్నాడు. సీమ టిఫిను, కాఫీలు తెచ్చింది. "నేనిప్పుడు ఎక్కువ సేపు ఉండలేను. సాయంత్రం నిదానంగా మాట్లాడుకుందాం." అన్నాడు.
"నేవెళ్ళాలి. మిమ్మల్ని చూసి వెళ్దామని వచ్చాను."
"నేనొక రోజు ప్లాను వేస్తాలే" అంది సీమ, కాసేపు పరామర్శలు జరిగాయి.
కాఫీ కప్పు కింద పెడ్తూ "ఇవ్వాళ వీళ్ళు రొటెన్ మూడ్‌లో ఉన్నట్లున్నారు, నీకేమైనా రెస్టు దొరికిందా?" పిల్లలకి పకోడి అందిస్తూ సీమను చూసాడు.
"నువ్వు త్వరగా ఇంటికి వస్తే నేను రెస్టు తీసుకుంటాను."
"త్వరగానే వస్తాగా" రవివైపు ప్రేమగా చూసె సీమను చూస్తూ అన్నాడు.
ఒకరిపై ఒకరికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోంది. రవి వెళ్ళగానే,
"ఇంకో ఆర్నెల్లో ఇంకో కిడ్ రాబోతోంది. అందుకే రవి రెస్టు తీసుకోమని

చెప్తున్నాడు." కాసేపు మాట్లాడుకున్నాక వారిజ వెళ్తానంది.
"వారిజా!నా మనసులో ఎప్పుడూ తొలిచెది--రవి మనసులో నీకు మొదటి స్థానం, నాది రెండవది అని. కాని మీ ఇద్దరిని ఈ రోజు చూసాక నా భయాలన్నీ పోయాయి మీ ఇద్దరి మధ్య వెలిగిన ప్రేమ ఏనాడో ఆరిపోయింది. ఆత్మీయత మాత్రమే మిగిలింది."
నీ మనసులోని భయాలే కాదు నన్నే ప్రేమిస్తూ హర్ట్ అవుతున్నాడేమోనన్న నాలోని గిల్టీ కూడా పోయింది , మనసులో అనుకుని తృప్తి పడింది వారిజ.
త్వరగా ఒక నిశ్చయానికి రావాలి. తల్లికి ఏమి చెప్పకుండా తనే అన్ని నిర్ణయించుకో దల్చుకుంది.
ఒకనాడు లలిత "వారిజా! నీకో స్వెట్టరు అల్లుతాను. నువ్వు చిన్నప్పుడు నేను అల్లిన స్వెట్టరు తప్ప వేసుకోనని అనేదానివి."అంది.
ఆ మధ్యహ్నామే వారిజ బజారుకెళ్ళి పింకు కలరు ఊలు, కొన్ని గులాబీలులు తెచ్చి వేజులో పెట్టింది. లలిత అవి చూసి "వారిజా , పూలు బావున్నాయి. ఊలు ఏదీ! వెంటనే మొదలు పెడ్తాను.పింకు నీ ఫేవరెట్టు కలరు."అంటూ నీడిల్స్, ఊలుతో కిటికీ పక్కనే కుర్చీలో కూర్చుంది. కాశ్మీరు శాలువా తెచ్చి తల్లి భుజాలపై కప్పి వారిజ తాను తల్లి పక్కనే కూర్చుంది. కొంత సేపటికి దినేష్ రావడం తల్లి, కూతురు కిటికీలోంచి చూసారు. దినేష్ నవ్వుతూ లోపలి కొచ్చాడు.
"మల్లె, మందార పువ్వులు చెట్లనిండా పూసాయి. కలర్‌ఫుల్‌గా బావున్నాయి."లలిత లేచి బయటికెళ్ళబోయింది. "మీరు చెట్ల దగ్గర కెళ్ళకండి. వాటిని ఎవరినైనా చూడ మందాం.మీరు రెస్టు తీసుకోండి." అన్నాడు.
"ఎవరూ చూడక్కర్లెదు." అంటూ వారిజ ఆ వెనక దినేష్ కాంపౌండులో చెట్ల వైపు నడిచారు.
"ఆ చెట్లని, మా అమ్మని నేనే చుసుకుంటాను." అంది నిండు మనసుతో.
నిజమేనా అన్నట్లు అతను ఆమె మొహంలో వెదుకుతున్నాడు.
"చాలా సంతోషం. మీమదర్‌కి చెప్పారా! ఆమె చాలా సంతోష పడ్తుంది."
"ఈరోజె చెప్తాను." ఇద్దరూ వరండావైపు నడిచారు. వారిజ మూడు కప్పుల్లో కాఫి కలిపింది.
"మీకె హెల్ప్ కావాలన్నా నన్నడగండి." రెండు కాఫి కప్పులు అందుకుంటూ లలిత రూములో కెళ్ళె వారిజ వెనకాలె వెళ్ళాడు.
"థాంక్స్" అంది ముగ్గురూ కాఫి తాగాక మందులు చూస్తున్నాడు.
ఇంత మంచిమనిషి హెల్ప్ చేస్తూంటె తల్లి, తను ఏ కష్టాన్నయినా సులభంగా దాటేయ గలరు, అనుకుంది వారిజ. ఆ బాధలో కూడ ముగ్గురి మనసులో ఒక తృప్తి కనిపించింది.

రచన: సుధేష్ణ

గమనిక: ఈ కథాంశము, సంఘటనలు, పాత్రలు ఊహాజనితాలు.

**North South Foundation**
**Spelling and Vocabulary Bee**
**Chicago Regional Competition**

## -PRESS RELEASE-

Burr Ridge, Illinois
April 19, 1997

The Fifth Regional Spelling/Vocabulary Bee contests held by North South Foundation were successfully kicked off Saturday, April 19, at the Lucent Technologies Auditorium in Warrenville, Illinois. Over thirty participants and their family members from all over the Chicagoland area attended the contests.

The top three winners of this Regional Spelling Bee contest are Rahan Riaz, Shreyas Bhat, and Chandan Khandai, respectively. The Spelling Bee participants were put through 11 rounds of competition and additional finals rounds to determine the winners. The Vocabulary Contest winners are Harsh Sandesara, Kamran Riaz, and Alger Saldanha. The Vocabulary contest underwent similar rounds for elimination with 10 additional rounds in the final phase to determine ranking for top three winners. The first, second, and third place winners in both Vocabulary and Spelling Bee contests received trophies and certificates, but more importantly, they received a chance to participate in the National Spelling/Vocabulary Bee held by the North South Foundation. This year's National contest will be held on August 9, 1997 in Houston. The winners at the national level will earn scholarships ranging from $600 to $2,000. The Foundation awarded close to $30,000 in scholarship money over the last four years.

The Spelling Bee contest held for age group 8-11 years and the Vocabulary contest held for age group 12-15 were successfully conducted by an experienced panel members: Sumeet Maniar, Chief Judge; Bhavani Rao, Associate Judge; Radhika Chimmata, Word Pronouncer; and Harsh Sandesara, Dictionary Look-up Aid. Sumeet Maniar, an employee of Andersen Consulting and Radhika Chimata, an accomplished singer, are both previous panel members. Bhavani Rao, an MBA recipient from Columbia and Harsh Sandesera, a Scripps-Howard Bee contestant and previous NSF Spelling/Vocabulary Bee winner completed the panel that successfully managed the Spelling Bee contest. Vasavasri Dronamraju, an employee of Motorola and Master of Ceremony for the contests, aided in the Vocabulary contest.

The North South Foundation President, Dr. Ratnam Chitturi, stated that he hopes to see at least as many or more participants at this year's contests. Last year over 600 students participated in both regional and national contests. The contest registration fee of $12 per participant helps defray expenses, while the scholarships are funded by individual donations.

The Foundation also gives scholarships to students in India who excel in education, but do not have the means to go to college. It gave 170 such scholarships last year. For further information about the Foundation's activities, please contact Dr. Chitturi at 630-323-1966.



WINNERS: KAMRAN RIAZ, HARSH SANDESARA, ALGER SALDANHA.

# తెలుగులో అక్షరాలు ఏవేమిటి??

**వేమూరి వేంకటేశ్వరరావు**

## 1

ఎప్పుడో తోట కూరలనాడు అడగ వలసిన ఈ ప్రశ్నని ఇప్పుడా అడగడం? ఎప్పుడో ఒకప్పుడు అడగ వలసిన ప్రశ్నే ఇది. ఎప్పుడైతేనేమిటి?

అసలు ఈ ప్రశ్న అడగాలని ఎందుకనిపించిందో చెబుతాను. నా పేరు వెంకటేశ్వరరావు అని రాయాలా, వేంకటేశ్వరరావు అని రాయాలా అని ధర్మ సందేహం వచ్చింది, ఒక సారి. ఎవరికి తోచినట్లు వాళ్లు రాయడం మన ఆచారం. ఒక వరస, ఒక వావి, ఒక ఒరవడి, ఒక నియమం, ఒక పద్ధతి పాటించడం మనవాళ్లకి అలవాటు లేదు. పైపెచ్చు రకరకాలుగా రాయడంలో ఉన్న రంజు ఒకే విధంగా రాస్తే ఎలాగొస్తుందని వాదించేవారు లేకపోలేదు. నాకేమో ఒక వరసో, ఒక వావో, ఒక ఒరవడో, ఒక నియమమో, ఒక పద్ధతో పాటిస్తే బాగుంటుందని ఒక తపన.  అలా నియమితమైన పరిధిలో ఎన్ని ప్రయోగాలు చేసినా పరవా లేదు.

ఈ తపనతో ఇలా పరితపిస్తూ ఉంటే ఒకాయన, ''సంస్కృతంలో 'వేంకటేశ్వరరావు' అని రాసి తీరాలి, తెలుగులో ఎలా రాసినా పరవా లేదు'' అన్నాడు.

వెటకారానికి అంటున్నాడనుకున్నాను. ''కాదు, నిజంగానే'' అన్నాడు. ''సంస్కృతంలో ఎ, ఒ లు లేవు, ఏ, ఓ లు మాత్రమే ఉన్నాయి,'' అని వివరణ ఇచ్చేడు.

ఉండబట్టక చిన్నయసూరి గారి బాలవ్యాకరణం తీసి చూసేను. మొట్టమొదటి సూత్రం ''సంస్కృతమునకు వర్ణములేబది'' అని ఉంది. దాని కింద మొదటి వరుసలో ''అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః'' అని అచ్చులు ఉన్నాయి. ఈ జాబితాలో ఎ, ఒ లు లేవు, నిజమే!

రెండవ సూత్రం, ''ప్రాకృతమునకు వర్ణములు నలువది'' అని ఉంది. దాని కింద ''అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఓ అం అః'' అని అచ్చులు పది ఉన్నాయి. ఇందులో ఋ ౠ ఌ ౡ లు లేవు. ఏ ఐ ఓ ఔ లు ఏమైపోయాయా అని ఆలోచిస్తూ తర్వాతి వాక్యం చదివేను. ''కొందఱు మతంబున హ్రస్వవక్రంబులు బ్రాకృతంబునందుఁ గలవు. కొందఱు మతంబున వక్రతమంబులుం గలవు.'' అని ఉంది. ఎ ఒ లు హ్రస్వవక్రములు, ఐ  ఔ లు వక్రతమములు.

మనకి ఆదిలోనే హంసపాదు వచ్చింది. ఈ రెండవ సూత్రాన్ని బట్టి ప్రాకృతంలో ఏయే అక్షరాలున్నాయో ఎవరికీ ఇదమిద్ధంగా తెలియదనే కదా సారాంశం? కొందరి దృష్టిలో ఉన్నాయి, కొందరి దృష్టిలో లేవు. ఒక భాషలో ఉన్న అక్షరాలు ఏమిటో మనం తెగించి నిర్ణయించ లేక తుని తగువులా తీర్పు చెబితే ఎలా? ఏ మాటంటే ఎవరికి ఎక్కడ కోపం వస్తుందోనని మనం ఇలా ప్రవర్తించడం శతాబ్దాలుగా అలవాటు చేసేసుకున్నాం. మనం మన 'ఫారిన్ పోలసీ'ని కూడ ఇలాగే నడుపుతున్నాం.

''తెనుఁగునకు వర్ణములు ముప్పదియాఱు'' అన్న మూడవ సూత్రం కింద ''అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అఁ'' అన్న అచ్చుల జాబితా ఉంది. ఈ జాబితా ప్రకారం తెలుగులో 'ఎ' అనే అచ్చు ఉంది కనుక వ+ఎ = వె అనే గుణింతాక్షరం కూడా ఉంది. 'వె' ఉంది కనుక వెంకటేశ్వరరావు అని రాసెయ్యవచ్చని భ్రమ పడిపోకండి. తిరుపతి వేంకటేశ్వరుడి పేరు కనుక, దేవ భాష సంస్కృతం కనుక, దేవుడి పేరు సంస్కృతంలోనే రాయాలి కదా? అందుకని నా పేరు వేంకటేశ్వరరావు అనే రాయాలి అని నాలో నేను తీర్మానించుకున్నాను. నేను అలాగే రాసుకుని పత్రికకి పంపితే వారేమో నా రాతని సవరించి మొండిగా వెంకటేశ్వరరావు అనే అచ్చుకొడుతున్నారు.

ఈ మొండితనానికి కారణం ఏమిటా అని మరికొంత పరిశోధన చేసేను. వేం – అంటే పాపాలను, కట – అంటే పరిహరించేవాడు కనుక 'వేంకట' సరి అయిన ప్రయోగం అని కొందరు సమర్థించేరు. ఇదే నిజమైతే వెంకన్న, వెంకమ్మ, వెంకోజీ మొదలైన పేర్లని వేంకన్న, వేంకమ్మ, వేంకోజీ అని రాయాలి. కాని మనం అలా రాయం. కనుక 'వెంకట' శబ్దం మరెక్కడినుండో వచ్చి ఉండాలి. తిరుపతి వేంకటేశ్వరుడు తమిళదేశపు పొలిమేరలలో వెలిసేడు కాబట్టి, ఈ మాట మీద సంస్కృత ప్రభావం కంటె తమిళ ప్రభావం ఎక్కువ ఉండొచ్చు కదా! తమిళంలో వెంగడం అంటే వెల్ కడం లేదా తెల్లటి కొండ. ఈ వెల్ లోంచి వచ్చినవే మన వెల్ల, వెన్నెల, వెన్న మొదలైన తెలుగు మాటలు. ఈ వెల్ లోంచి వచ్చినవే వెంగళరావు, తిరువెంగడం, వెంగడయ్య మొదలైన తెలుగు పేర్లు కూడ. ఈ వెంగడయ్య తెలుగు నోట వెంకటయ్య అయేడు. ఇదే నిజమైతే వెంకట శబ్దం అసలు శబ్దం. కాని దేవ భాషలో 'వె' లేదు. అందుకని ఈ మాటని 'వేంకట' గా మార్చేసి,  వేం – అంటే పాపాలను, కట – అంటే పరిహరించేవాడు అని అర్థాన్ని కిట్టించేరని ఒక సిద్ధాంతం ఉంది. నిజానిజాలు ఆ ఏడు కొండలవాడికే ఎరుక.

## 2

మనం ఈ రోజులలో రాసే భాష తెనుఁగు కాదు. ఎందుకంటే తెనుఁగులోని హల్లులకి ఒత్తులు లేవు. అంటే, అక్కినేని నాగేశ్వరరావు కొడుకు నాగార్జున ఒత్తులు లేకుండా మాట్లాడే సంభాషణలలోని భాష తెనుఁగు అనుకోవచ్చు!

ఇంకా పెద్ద తమాషా ఉంది. పైన చెప్పిన చిన్నయసూరి మూడు సూత్రాలతో ఉన్న ఉదాహరణలని మరో మూడు సార్లు చదివి చూసేను. ఎక్కడా – అంటే అచ్చుల జాబితాలో కాని, హల్లుల జాబితాలో కాని – కంచు కాగడా వేసి వెతికినా ఱ కనిపించ లేదు. కాని 'ముప్పదియాఱు' అన్న మాటలోనూ, 'కొందఱు' అన్న మాటలోనూ చిన్నయసూరి గారు 'ఱ' ని వాడేరు. ఈ శకటరేఫ మరి ఏ భాష లోనిదో! మూడొంతులు ముద్రాపకులు

చేసిన ముద్రారాక్షసం అయి ఉండవచ్చు. మహా రచయిత, వయ్యాకరణి అయిన చిన్నయసూరి గారిలో తప్పులెన్నడం నా అభిమతం కాదు. భాషలో స్థాయీకరణ లోపించిందని మనవి చేసుకుంటున్నానంతే.

అయ్యా! చెప్పవచ్చేది ఏమిటంటే మన భాషలో ఎన్ని అక్షరాలు ఉన్నాయో, ఏయే అక్షరాలు ఉన్నాయో మనకే తెలియదు. ఉదాహరణకి నా దగ్గర ఉన్న పెద్ద బాలశిక్షలో `య ర ల వ` లలో ఆఖరి అక్షరం `క్ష` అని పేర్కొన్నారు. `క్ష` అనే `వర్ణం` హిందీలో ఉంది కానీ తెలుగులో లేదు. తెలుగులో `క్ష` రాయాలంటే `క కింద ష` రాయాలి. హిందీ ప్రచార సభ వారు తెలుగు దేశంలో హిందీ అలవాటు చేసిన రోజులలో ఈ `క్ష` తెలుగు లిపి లోనికి ఎక్కి ఉంటుంది. ఇది మన నసాళం లోకి ఎంత వరకు ఎక్కిందంటే విశ్వనాథ సత్యనారాయణ గారి కొడుకు అచ్యుత దేవరాయలు గారు `క కింద ష` కి `క్ష` కి మధ్య తేడా ఉందని వేదారవిందము అనే పుస్తకంలోని `అక్షరము` అనే అధ్యాయంలో ఒక సిద్ధాంతం లేవదీశారు.

నిజంగా తెలుగుని ఎక్కువగా ప్రభావితం చేసినది సంస్కృతం. తెలుగుని సంస్కృతం ఎంతగా ప్రభావితం చేసిందంటే సంస్కృతం మాటలు తెలుగులోకి తొంబ తొంబలుగా రావడమే కాకుండా సంస్కృతపు అక్షరాలు కూడ తెలుగులోకి వచ్చేసేయి. ఈ భావం పరిపూర్ణంగా వ్యక్తం చెయ్యడానికి ఒక ఉదాహరణ చెబుతాను. ఇంగ్లీషులోని మాటలు కూడ తెలుగులోకి కోకొల్లుగా వచ్చేయి. రైలు, బస్సు, పోలీసు, కోర్టు, బేంకు, మొదలైనవి కనీసం అయిదు వేల వరకూ ఉండొచ్చని తూమాటి దోణప్ప ఒక చోట అంచనా వేసేరు. ఇన్ని ఇంగ్లీషు మాటలు ఇన్నాళ్లబట్టి మనం తెలుగులో వాడేస్తూన్నా వాటిని తెలుగు లిపిలో రాసేటప్పుడు తెలుగు అక్షరాలనే వాడుతున్నాం. అవునా? కాని సంస్కృతం మాటలని తెలుగులో రాయవలసి వచ్చినప్పుడు సంస్కృత శబ్దానికి సరి అయిన శబ్దం తెలుగు లిపిలో లేక పోతే సరి కొత్త అక్షరాలని సృష్టించి తెలుగులో కలిపేసేం. ఇలా వచ్చి కలిసినవే ఋ ౠ ఌ ౡ, విసర్గ, ఖ ఘ ఛ ఝ ఠ ఢ థ ధ ఫ భ శ ష అనే వర్ణములు. పోనీ వచ్చి కలిస్తే కలిసేయని ఊరుకున్నామనుకోండి. ముందొచ్చిన చెవులు కంటె వెనకొచ్చిన కొమ్ములు వాడి అంటారే అలాగ నాలాంటి వాడు `వాంగ్మయం` అని తెలుగులో రాస్తే కొంపలు అంటుకుపోయినట్లు అది చెరిపేసి `వాఙ్మయము` అని దిద్దేస్తారు. `క్రిష్ణ` అని కాని `క్రుష్ణ` అని కాని రాస్తే కసిరి కొట్టి `కృష్ణ` అని వంద సార్లు `ఇంపొజిషన్` రాయిస్తారు.

సంస్కృతం మాటలని తెలుగులో రాయడానికి వీలుగా తెలుగులో కొత్త అక్షరాలని కలిపినట్టే ఇంగ్లీషు మాటలని రాసే సౌలభ్యతకి కొత్త అక్షరాలని సృష్టించ వలసిన అవుసరం ఉన్నప్పటికీ ఎవ్వరూ తెగించి ఆ పని చెయ్యలేక పోయారు. ఉదాహరణకి ఇంగ్లీషులో బతనక అనే మాట ఉంది. దీనిని పలకడం మనందరికీ తెలుసు. కాని ఈ మాటని తెలుగు లిపిలో బాంకు, బేంకు (ఇక్కడ బేకు అన్న మాటలో `బే` ని ఉచ్చరించినట్లే బేంకు లో `బే` ని ఉచ్చరించాలి), బ్యాంకు, బ్యాంకి, బేంకి, అనుకుంటూ రకరకాలుగా రాస్తారు. సంస్కృతపు ప్రభావం వల్ల తెనుఁగు హల్లులకి ఒత్తులు వచ్చినట్లే ఇంగ్లీషు ప్రభావాన్ని ఆసరాగా తీసుకుని బతనక అనే మాటని తెలుగు లిపిలో బేˆంకు అని రాయవచ్చు. అలాగే పెˆన్ను ఇత్యాదులు. కాని ఇటువంటి తుంటరి సలహాలు ఇచ్చేనంటే `ప్రయోగం పేరిట భాషని అపవిత్రం చేస్తాపుటయ్యా, ఊపు!` అని శంకరాభరణంగారు శివం ఎత్తిపోతారేమోనని భయపడుతున్నాను.

YESTER YEARS


Behold the child in carefree spree
Saying a simple no to his mother.
Then she in a pensive mood
Reflects on the light of yester years.

'I nurtured you with incredible love.
Sang you lullabies no tone can match.
And kisses desired, so be it.
Your cute smiles were beautiful.
Beauty brought happiness.
I concluded -
Loves dislikes nothing'.

'As I lift you,
your tender feet tread on my chest.
And let affection into them.
Now as the same feet tread on the ground
to harness the 'NO' to my words -
Is it you dislike my love ?
Or just bare ignorance which is light ?'

'No, mummy no', you render yourself
To a world of your own desires.
I can't say, 'desires, so be it'.
For desires they aren't;
just fantasies that
shape your world in and out.
Ignorance is bliss, so be it.
I lift you unto my lap.
And calm you to agree.
Then a love-laden smile
which I think
the light of yester years does throw.

---- Bulusu Lakshman
Edison, NJ.



"I think we need to increase your workload."

# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# VIJAYA CORALS

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

CALL VIJAYA
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
(718) 523-4022

# CALL INDIA FOR 59¢ / MIN

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

SEND YOUR CHECK OR MONEY ORDER TO:

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE

# ఆంధ్రజ్యోతి
## సచిత్ర వారపత్రిక

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ), రాజాలక్ష్మి ఫౌండేషన్ (మద్రాసు), సంయుక్త ఆధ్వర్యంలో

# కథలు-వ్యాసాల పోటీ

## 25,000ల నగదు బహుమతులు

ఆనవాయితీగా ప్రతీ ఏటా నిర్వహించే కథలు, వ్యాసాల పోటీ ౧౯౯7 లో కూడా నిర్వహిస్తున్నామని తెలియజేయడానికి ఆనందిస్తున్నాము.

**కథలు:**

ప్రథమ బహుమతి : 5000/-
ద్వితీయ బహుమతి : 3000/-
తృతీయ బహుమతి : 1500/-

ఉత్తమ కథగా ఎన్నికయిన పన్నెండు కథలకు ఒక్కొక్క కథకు 1000/- బహుమతి అందజేయడం జరుగుతుంది.
తొమ్మిది ఉత్తమ వ్యాసాలకు రూ. 1000 చొప్పున బహుమతులు

***కథలకు నిబంధనలు:***

★ కథలు తెలుగువారి జీవిత నేపథ్యంలో ఉండి అయిదు అరఠావులకు మించకూడదు.

★ సీరియస్‌గా వుండే కథలు మాత్రమే కాకుండా హ్యూమర్, సెటైర్, మానవ సంబంధాలు, శృంగారం వగైరా ఎలాంటి సబ్జెక్టును తీసుకునైనా కథలు రాసి పంపవచ్చు. కానీ శృంగార కథలు స్త్రీలను కించపరిచేవిగా, అసభ్యంగా వుండకూడదు.

★ బహుమతి పొందిన కథలు, సాధారణ ప్రచురణకు ఎన్నికయిన కథలు ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రికలోను, తర్వాత తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి 'తెలుగుజ్యోతి'లోను ప్రచురణ అవుతాయి.

**వ్యాసాల పోటీ**

గృహిణులు, యువతీ యువకులు, కాలేజీ విద్యార్థుల కోసం వ్యాస రచన పోటీ. అంశం: 'ప్రస్తుతం వస్తున్న సినిమాల్లో స్త్రీ పాత్రలు' - రెండు అరఠావులకు మించకుండా కాగితానికి ఒక వైపే రాయాలి. హామీ పత్రం తప్పనిసరిగా జతచేయాలి.

★ బహుమతికి, సాధారణ ప్రచురణకు ఎంపిక కాని కథలు తిప్పి పంపడం జరగదు.

బహుమతుల నిర్ణయం ఆంధ్రజ్యోతి వారపత్రిక సంపాదకవర్గానిదే. ఈ విషయంపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదని గమనించాలి. కాగా కథా రచయిత(త్రు)లు, వ్యాసకర్తలు తమ రచనలకు ఈ కిందనిచ్చిన హామీ పత్రాన్ని ప్రతి రచనకు విడివిడిగా తప్పనిసరిగా జతచేయాలి.

పేరు :------------------------------

కథ / వ్యాసం పేరు :------------------------------

చిరునామా ------------------------------

------------------------------

హామీ: ఈ కథ దేనికీ అనువాదం, అనుసరణ కాదని హామీ ఇస్తున్నాను

సంతకం

**ఆంధ్రజ్యోతి వారపత్రిక,**
తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) రాజలక్ష్మీ ఫౌండేషన్ (మద్రాసు) సంయుక్త ౧౯౯7 కథలు, వ్యాసాల పోటీకి కథలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
ఆంధ్రజ్యోతి, తెలుగు కళాసమితి (న్యూజెర్సీ), రాజాలక్ష్మి ఫౌండేషన్ (మద్రాసు) వారి కథల పోటీకి
**ఎడిటర్**
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక
రోడ్ నెం. 8, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034.

కథలు, వ్యాసాలు మాకు చేరవలసిన చివరితేదీ: **13.6.1997**

# మెఱపులు : స్త్రీవాద సాహిత్యం

– వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

ఈ శీర్షికకు ఎంత ప్రాచుర్యం ఉన్నదో నేను ఇటీవల ఇండియాకు వెళ్ళినప్పుడు బాగా అర్థమయింది. మా చంద్రావతీ సారస్వత సదస్సులోని చర్చలలో ఒక ఉపసభ ఈ విషయానికి కేటాయించబడింది. దీనికి చెందిన కొన్ని అభిప్రాయాలు మౌలికదృష్ట్యా మనవిచేస్తాను.

తొలుదొల్త ఒక సులభమైన అంశం: స్త్రీ సాహిత్యం స్త్రీలే వ్రాయాలి అన్న ఊహ చాలమందిలో ఉన్నది. దానికి హేతువుగా చెప్పబడేదేమంటే, స్త్రీలను గుఱించి వారికే ఎక్కువగా తెలుసుగదా, అని. వారి శారీరక పరిణామాలు, వారిభావాలు, వారికి ఎఱుక అయినట్లు పురుషులకు విదితంకావు, అని వాదం. ఇది కొంతవఱకే అంగీకరింపదగిన వాదం. ఇదే నూరుశాతం నిశ్చితమయితే, ఆలెక్కన రాజులను గుఱించి రాజులు, నేరస్థులను గుఱించి నేరస్థులు, బిచ్చగాళ్ళను గుఱించి బిచ్చగాళ్ళు, పసిపిల్లలు, దేవతలను గుఱించి దేవతలు, ఆత్మహత్యాకారులను గుఱించి వారే, వ్రాయవలసి ఉంటుంది. కొంత భౌతిక వాస్తవికత రచనాసామగ్రిలో తప్పక ఇముడ్చుకోవాలి నిజమేకాని, "రవి కాంచనిచో కవి కాంచునే కదా" అన్న అనాదిసూక్తిని గమనించండి, ఊహ, కల్పన, చిత్రణ ఇవి సాహిత్యానికి ప్రధానం. ఇవి మెండుగా కలవారి వ్రాతలే ప్రభావవంతంగా ఉంటాయి. ఇవి స్త్రీలు చేయవచ్చును, పురుషులు చేయవచ్చును. ఈ వ్యాసంలోని చిట్టచివరి భాగం చదివినప్పుడు ఈ విషయం మఱింత స్పష్టంగా మీకే తోస్తుంది.

రెండవ అంశం: ఏదైనా వాదం గాఢంగా బహుళంగా ప్రచారమైతే అది ఉద్యమం అవుతుంది. ఆ ఉద్యమం సారస్వతంమీద ప్రభావం చూపుతుంది. భారత స్వాతంత్రోద్యమం దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి " హే భారత జననీ " వంటి అమూల్య గేయాలను, సుబ్రహ్మణ్య భారతి తమిళ రచనలను, రాయప్రోలు, విశ్వనాథ, కొడాలి వంటి కవుల ఉద్రేకపూరితమైన పద్యాలను పుట్టించింది. "ఏ దేశమేగినా ఎందు కాలిడిన, లేదురా ఇటువంటి భూదేవి యెందు," ఆంధ్రోద్యమవరంగా "ఏ రెండు జాముల ఇనుని వేడిమి వచ్చి కలసిపోయెనో కళింగ ప్రభువుల," "శిలలు ద్రవించి యేడ్చినవి....," చివరకు నేను వ్రాసిన "తెలుగుల శిల్ప శక్తికి నదింపని కొండలు లేనె లేవురా" వంటి ఉద్యమ ప్రభావిత పద్యాలు ఎన్నో వెలువడినాయి. స్త్రీవాదం కూడ ఉద్యమరీతిని ప్రబలినకొలది దానికి అనుగుణమైన సారస్వత పరిణామాలు కొన్ని ప్రస్ఫుటంగా ఉంటాయి. ఈ వాక్యానికి ప్రతివాదులు ఉండనక్కరలేదు.

అయితే అలా ప్రభావితమైన రచనలలో సాహిత్యం ఎంత ఉన్నది అన్నదే గడ్డుప్రశ్న. సమాధానం నిశితమైన కొలది వాదులకు ఉద్యమకారులకు కొంత ఆందోళన కలుగుతుంది. ఈ రచనలలో కొన్ని కేవలం వాదప్రధానమైనవి. ఈనాటి ఉత్సాహంబట్టి వ్రాతను రకరకాలుగా పొడుగు పొట్టి పంక్తులలో అమర్చినా, అవి కవిత్వం కాదు, సాహిత్యంకాదు, అవి వ్యాసాలు, కాకపోతే కొంచెం నాజూకుగా ఉపన్యాసధోరణిలో కాకుండా వ్రాయబడినవి. ఇక రెండవ శ్రేణికి చెందినవి సాహిత్యగుణంగల రచనలు. ఇవి పద్యాలు కావచ్చును, గేయాలు కావచ్చును, మాత్రలతో పోరులేని స్వచ్ఛందపంక్తులు కావచ్చును, కథకావచ్చును, నవల కావచ్చును–ప్రక్రియ ఏది అయినా అందులో సాహిత్యగుణం ఉంటే అది సాహిత్య విషయకంగా అభినందించబడుతుంది. అనగా, ఇందులో వాదప్రాధాన్యంకన్న సారస్వత ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది. ఆ కారణంగా అందులోని వాద వాస్తవికత కాని, మూలోద్దేశ్యంకాని వెనుకబడిపోదు: నిజానికి, ఎంత ఉజ్జ్వలంగా సాహిత్యగుణం కల్గి ఉంటే దాని వాదదార్ఢ్యం కూడ స్వయంవిదితంగా ఉంటుంది.

ఈ రెండు తరగతులకు మధ్య మఱొకటి ఉన్నది–కొంత వఱకు వాదోన్ముఖంగాను, కొంతవఱకు సారస్వత స్ఫోరకంగాను ఉన్నది. ఇవి ప్రస్తుతం బహుళశాతంలో ఉన్నాయి అని నా అభిప్రాయం. ఆ రచయితలకు కోపం రావచ్చును, కాని సత్యం వచించక తప్పదుగదా. ఈ అభిప్రాయం అర్థం చేసికొనటంలోను, ఏకాయెకీని ఖండించటంలోను, ఒకటి రెండు చిన్నముక్కలు మనసులో ఉంచుకొనండి. వచన కవిత్వంగా వెలువడినదంతా ఈ తెగకు చెందుతుందని నా అభిప్రాయం కాదు, నేను అనటంలేదు. నా సూచన ఏమంటే, వచనమైనా పద్యమైనా కవితాగుణం, సారస్వతగుణం కల్గినదైతే ప్రశంశనీయం; అది లేనప్పుడు, పద్యమైనా సారస్వత ముద్ర లేనిది అవుతుంది అని నా భావన. ఈ విషయం ఎందుకు నొక్కి వక్కాణిస్తున్నానంటే యీనాటి రచనలు తొంబదితొమ్మిది పాళ్ళు "అపద్య" శ్రేణికి చెందినవే కనుక, అదంతా గర్హ్యంకాదని, అయితే ఎంత శాతంగా వాటిలో సారస్వతమయూఖలు ప్రకాశిస్తున్నాయో సవిమర్శగా పరిశీలించటం మంచిది అని నా తలంపు.

మూడవ అంశం: మనం చర్చిస్తున్న స్త్రీవాద సందర్భంలో, అసలు దాని తాత్పర్యమేమిటి అని ఆలోచించవలసి ఉంది. స్థూలంగా, అది రచనావస్తువు అవుతుంది గదా. అది ఎంత విశాలంగా నిర్వచిస్తే, సారస్వతవస్తువు అంత విపులం అవుతుంది.

స్త్రీవాదంలో నిర్వివాదంగా ప్రధానధ్యేయం: అణగద్రొక్కబడ్డ స్త్రీయొక్క స్థానం పునరుజ్జీవపఱచటం. ఎన్నో విధాలుగా స్త్రీ మన సంఘంలో వెనుకబడి ఉంది – చదువులో, భర్తను ఎన్నుకొనడంలో, వివాహం చేసికొనే నిర్ణయంలో, ఉద్యోగప్రాప్తిలో, వేతనంలో, బహిరంగ రంగంలో ప్రవర్తనలో, రాజకీయాధికారంలో; కొన్ని మతాల ధర్మాలననుసరించి ఇంకా ఎంతగానో అదుపులో ఉండటం తటస్థిస్తోంది. ఇలాంటి అన్ని కోణాలనుండి స్త్రీని లేవనెత్తవలసిన అవసరం స్త్రీవాదులకే కాదు, మొత్తం సంఘానికే ఉన్నది.

ఈ సందర్భంలో స్త్రీ కుటుంబంలో ఒక ఆటవస్తువుగా పరిణమిస్తోంది, అన్న ఆవేశదాయకమైన భావం పేర్కొనతగినది. ఈ పరిస్థితినెదిర్చే ఉద్యమం సారస్వతం మీద అనేక విధాల ప్రభావం చూపకతప్పదు, మగవారు వ్రాసినా ఆడవారు వ్రాసినా. ఈ దుస్థితికి బుసకొట్టిన పాములాగా స్పందించే రచయిత్రులు ఒక దృఢసత్యం గమనించాలి, అది తమ రచనలలో ప్రతిబింబించాలి; అదేమంటే స్త్రీని అణగద్రొక్కేది పురుషుడొక్కడే కాదు, స్త్రీ కూడ కారణమే. కుటుంబంలో కోరంటికానికి లోనైన కోడలుపిల్లను ఏడిపిస్తున్నది ప్రధానంగా మఱొక స్త్రీ – అత్తగారు. భర్తను బుట్టలో వేసికొని తన సంసారానికి చిచ్చుపెట్టేది మఱొక స్త్రీ. అసూయలు, అనుమానాలతో అంత:కలహాలు పెంచే నాటకాలలో కూడ స్త్రీకి పాత్రలేకపోలేదు. "సూర్యకాంతం" పేరు విన్నారుగా. నీతియేమంటే స్త్రీ సాహిత్యం ఈ విధమైన వివిధ పరిస్థితులను కుటుంబ, సాంఘిక వ్యవస్థలను కూడ రసవంతంగా విమర్శించే శ్రేణిలో ఉండాలి.

మఱొక ఉదాత్తమైన అంశం గమనించండి. స్త్రీవాదం మొదటి మెట్లలో "తిరుగుబాటు" ముఖంగా మ్రోగినా, అది సమగ్రంగాను గౌరవనీయంగాను

ఉండాలంటే అది స్త్రీకి గల ఔన్నత్యం నిరూపించేదిగా ఉండాలి. స్త్రీకి సంసారంలో కాని సంఘంలో కాని ఉన్న ఉన్నతస్థానం హృదయంగమంగా చిత్రించాలి. ఇందులో వాదానికి ఆస్కారమేముంది అనవచ్చును; అందువల్లనే యీ అంశం మఱింత ప్రధానమై, సారస్వత స్థాయిలో అత్యాదరణీయమవుతుంది. కొన్ని యీ శతాబ్దపు ఉదాహరణలు తీసికొందాం. సి.ఆర్. రెడ్డిగారి "ముసలమ్మ మరణము" లో ముసలమ్మ తనకుతానుగా ఆత్మార్పణం చేసికొంటుంది, ప్రజాహితం కోసం. ఆయన "నవయామిని" వెనుకటి కథకు వ్యతిరేక కల్పన. బిల్హణునికి యామిని నీతిగఱపుతుంది. విశ్వనాథవారి "కిన్నెర పాటలు" చూడండి: కిన్నెర యొక్క పతి ప్రియత్వం ఎంతో రసవంతంగా వర్ణించబడింది – సరస్వతికి మేలిరంగుల కంకణాలు తొడిగినట్లుగా.

స్త్రీ వాద సాహిత్యం యొక్క అత్యుత్తమధ్యేయం సంఘ పటిష్ఠత. దానికొఱకు ఆమె బానిస కానక్కరలేదు; కారాదు. ఏ సంఘమైనా–అందులోని ఏ ఒక్కరైనా బానిసగా ఉన్నన్నాళ్ళు–ప్రగతిని అనుభవించలేదు. ఇది మౌలిక సత్యం. ఇంతకుమించిన ధ్రువ కోణం స్త్రీ సాహిత్యంలో పెంచాలి. అర్థంలేని అదుపులో ఉన్న స్త్రీ స్వతంత్రురాలై సంఘశ్రేయస్సుకు, సౌభాగ్యానికి, పటిష్ఠతకు ఎలా కారకురాలవుతుందో నిరూపించవలసిన అవసరం స్త్రీ వాద సాహిత్యానికి ఉంది. అయితే, స్త్రీ వాదులు "మా ఉద్యోగం కేవలం శృంఖలలను విడకొట్టుకొనటమే" నంటే నేను చెప్పగల్గినదేమీ లేదు, అంతకన్న విశిష్టమైన (పాసిటివ్) ధ్యేయం స్త్రీలకు, సంఘానికి హితకరం అని పునశ్చరణం చేయటం కన్న. ఇది మనసుకు నాటిన రచయిత్రులకు ఆ ధ్యేయం అందుకొనటం అసాధ్యం కాదు.

వ్యాసం ముగించేముందు ఒక కుతూహలాత్మకమైన విషయం విపులీకరిస్తాను. స్త్రీవాద సంభాషణలలో తఱచుగా, "పురాణాలలో స్త్రీలను పురుషులు ఎలా అల్పంగా చూశారో " అన్న పల్లవి ఒకటి విపడుతుంది. సీతను–అందులో గర్భిణీ స్త్రీని–రాముడు అరణ్యానికి పంపాడు, నిర్దయగా, ఆమె ఏదో తన సొత్తులాగా; ఇలాటి భావంతోనే ధర్మరాజు ద్రౌపదిని పణంగా పెడతాడు. (తన తమ్ముళ్ళని కూడ ఒడ్డాడని చెప్పరు.) హరిశ్చంద్రుడు తన భార్యను అమ్మాడు, కలికాలంలోని బానిస వ్యాపారానికది నాంది అన్నట్లు. స్త్రీ అంటే పురుషుడికి–అందున, ఈ చక్రవర్తులంతవారికి, సత్‌శీలురకు, ధర్మం తెలిసిన వారికి–ఎంత చులకన "వస్తువు" అయిందో! ఇలాంటి ప్రవర్తనలకు తిరుగుబాటు ప్రకటించవలసిందే.

నిజం. ఆ మహారాజులు అలా చేయటం "ధర్మమా" అని ఇప్పటి స్త్రీవాదులకు ముందే ఎందఱో పండితులకు, కవులకు జిజ్ఞాసాత్మకమైన సందేహం కల్గకపోలేదు. వికర్ణుడంతటి వాడు ద్రౌపది పక్షాన వాదించలేదా? లక్ష్మణుడు తను చేయవలసిన పనికి హృదయపూర్వక పరితాపం చెందలేదా?

నిజానికి మనం గమనించవలసిన విశేషమేమంటే యీ గాథలనల్లిన మహాకవులు సారస్వతస్థాయిలో ఎంత విశిష్టంగా ప్రతిభావంతంగా వ్రాశారంటే, ఆ పురాణస్త్రీల యెడ జరిగిన అన్యాయానికి ఇన్ని శతాబ్దాలుగా ప్రజాకోటి స్పందించి అశ్రుకణాలు రాల్చుతున్నారు. ఆనాటి సాంఘిక నేపథ్యంలో ఆ కార్యాలు సమంజసమయినవని కొందఱు వాదించవచ్చును. అది అలా ఉంచి, ఆ సారస్వతం మనకిచ్చిన మహాప్రసాదం ఏమంటే, ఆ పతివ్రతల ఉన్నతస్థానం మన అందఱి హృదయఫలకాల మీద చెఱగని రీతిని చెక్కారు. అది సారస్వతం. ఆ రీతిని వారు సృష్టించిన కథనం స్త్రీవాద సాహిత్యానికే తలమానికం.

ఈ మధ్య చెలరేగుతున్న స్త్రీవాద రచనలను విమర్శించటం గమనించటం సంభవించింది. అవి చూచిన కొలది పై వ్రాతకు సార్థక్యం ఉన్నదని నా విశ్వాసం...✪

# ఈశ్వర ప్రతీక

పువ్విలుకాని సేనలు తపోవన సీమలకేగ సిద్ధమై
నవ్వులు రువ్వినన్ భరత నాట్యములయ్యెను బల్కుబల్కులో
సవ్వడి రాగమై పదనిసాయనె నస్త్రము సూటిపోటుగా
యవ్వనమై చెలంగె, నభయానములో వలరాజు సాగగన్

కీర్తనము, గాయనము, గీతమ్ము, గేయమ్ము
పదము, ప్రగీతమ్ము పలికె చిలుక!
కల్యాణి కేదారగౌళ శ్రీరాగముల
మురిపించె కల ఘోష ముద్దులొలుక!
శాంతి సౌభాగ్యమ్ము సఖ్యతకై "జీలు"
తన ముక్కుతో పట్టె తమ్మి కలిక!
మావి తన మొుంగిళ్ళ మదనుని రాకకై
చిందించె నందాలు చిగురులొలక!

కోరి రాయంచ, శుకి, పాలగుమ్మ, చటక
సారసమ్ముల దివ్య సుస్వాగతముల
భరత వనసీమ, హిమసీమ పదము నిలిపె
" ఈశ్వరా" ర్చనలో దేలు యింతి చెంత!

అది రమణీయ పర్వతము, ఆ గిరి కోనలలోన పార్వతీ
మది శిపివిష్టు పై నిలిపి మై మరచెన్ తప, హోమ దీక్షలో
వదనము వాడిపోవ తన భక్తి తదేక శివార్చనా విధిన్
వదలక జేయ నామెకడ పంచశరుండు సృజించె నామనిన్.

తరు రాజమ్ములు పల్లవాస్త్ర యుతమై ధాత్రిన్ ప్రకాశింపగా
గిరి రాజాత్మజ యెల్లవేళల హృదిన్ కీర్తించినన్ చంద్రశే
ఖరుడే తెంచక పోయె మారుడపుడే కాంక్షించె సంధింపగన్
అరవిందమ్ము నశోక మల్లికలలన్ ఆ చూత నీలోత్పలన్.

విరులు వికసించె నచ్చోట వేనవేలు
మరులు కురిపించి మధురసాలు
పిలిచి రాగాలు వినిపించె పిక శుకాలు
"ఈశ్వరా" రమ్ము యిమ్మనుచు నీప్సితముల.

"మూడవ కన్ను లేక" నవ మోహనుడై వనసీమ మధ్యలో
కూడెను పార్వతిన్ శివుడు గూర్చెను బంధము సృష్టిలోన నె
వ్వాడును గొల్చినన్ రయము వచ్చి వరమ్ములనిచ్చు వేల్పుగా
నాడును నేడు కీర్తి గల నాథుడుగా పరివారమొప్పగన్!

అర్ధనారీశ్వరుడు ఆ పార్వతీ శివుడు
అన్యోన్య పతి పత్ని యగుట గుర్తు!
నంది, సింహము, రెండు నడచునొక బాటలో
సాధు క్రూరత్వముల సఖ్యతలుగ!
గజముఖుడు, సింగమ్ము కలసియుండుట భరత
ఖండమ్ములోన గల ఖ్యాతి గురుతు!
శివుని మెడ పాములకు చిన్నారి షణ్ముఖుని
నెమలి మైత్రిని పొందు నెలవుగాన

పరమతమ్ములు, జాతులను బహు విధముగ
పరగనన్యోన్య సౌభ్రాత్ర భావనలుగ
మెలిగి భారత భూమికే మేలు చేయు
"భారతీయుడ! ఈశ్వర ప్రతివి నీవు."

–మాడుగుల భాస్కరశర్మ

**Hanamkonda, AP**

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES


**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384


Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# FOOD FOR THOUGHT

***- Murty P. Bhavaraju***
***Parsippany, NJ***

I started feeling guilty after I wrote a very critical article in the May issue on violence in Indian movies. So I thought I would write about some positive aspects of Indian movies this time. Before I do, let me mention that I just finished my usual exercise routine while watching *Salaam Bombay* which won awards. The movie showed the ugly side of Bombay -- drugs, prostitution, abuse of women and children. Frankly I was very disturbed by its contents. Did I become too sensitive to accept the reality being depicted in this movie? It was certainly not for typical entertainment.

Let me now turn to some interesting and positive movies I watched. My favorite movies in the last few years have been those directed by K. Viswanath in Telugu. We started with *Sankarabharanam* released more than 10 years ago in which a woman was attracted to classical music and got away from the mother's pressure to continue the family's oldest profession. We enjoyed the movie for its music and a great story.

Then I saw *Saptapadi* which had a very controversial story. The husband in this movie realized immediately after the marriage that his wife and another man wanted to marry each other. He quickly decided the solution, searched and found the man, and asked the wife to join him. It was a dramatic ending to see how the extremely orthodox families reconciled to this unusual event and explained the decision to the village.

My most favorite movie is *Sruthi Layalu* in which three adopted sons leave for the city, become rich, and forget the parents. The young grandson with his gifted talents in music and dance, changes them and brings them back to their senses. This movie warns us how we, after coming to the United States and becoming affluent and busy, could forget our responsibilities towards our families in India.

In *Swathi Kiranam*, a famous Carnatic vocal musician cannot accept the popularity gained by a young musician who is gifted. He never approves the great compositions the boy sings, but secretly uses them to make himself popular. The boy commits suicide at the end. With my extreme interest in music, this movie turned out to be my favorite standby when I do my exercise!

I do not intend to describe all the movies by K. Viswanath, but I do want to say that I enjoyed every one of them .... *Swarna Kamalam, Sagara Sangamam, Swathi Muthyam, and Siri Vennela* (guess what! They all start with *S)*. I can write a couple of pages on each of these movies discussing its unique theme and the cultural aspect or social issue it was based on. Some of my friends tell me that they do not care to watch Telugu movies and they watch only Hindi or Hollywood. I strongly suggest to them to watch and enjoy the Telugu culture through K. Viswanath's movies. These movies are thought-provoking and they are full of good music, classical dance, or some other cultural aspect. Naturally they provide me with *excellent Food for Thought*!

## అమెరికాలో మన 'తెలుగు వెలుగులు'

నన్నయాదులకన్న తల్లి ఆంధ్రమాతకు, పెమ్మరాజుల పినతల్లి
అమెరికాకు,
సన్నజాజులు–మల్లె మాలలు అర్పిస్తూ,
మన తెలుగు కేసరులు, మార్గదర్శకులు, కాకర్ల–గుత్తికొండలకు
మన వీరమాతకు సాంద్ర కర్పూర హారతులు అందిస్తూ,
రాళ్ళను సహితం కరిగించే త్యాగరాజ కీర్తనలు
మన 'ప్రభ–సీమంతిని'ల రాగసుధలో పరవశిస్తూ
కూచిపూడి కళామతల్లులు–మన రత్నపాప, మణిచారి, శశికళగార్ల
నాట్యాంజలులు సమర్పిస్తూ,
అమెరికాలో తెలుగు తల్లికి సాహిత్యాలంకరణలు చేస్తూన్న
మన కిడాంబి, వంగూరి ఫౌండేషన్‌లతో
వేమూరి వెంకటరామనాథం, పెమ్మరాజుగార్ల కవితా పఠనంతో
కృష్ణారెడ్డి, ఎస్.వి.రామారావు గారి చిత్రకళలతో
వెల్చూరి, వేమూరి, వేలూరి, సరోజ, కిమీర్ల గారి కథానికలతో
యల్లాప్రగడ, సి.యస్.రావు, రాజారెడ్డిగార్ల సాంకేతిక నైపుణ్యంతో
గుల్లపల్లి, వేంకటరాం, నోరిగార్ల వైద్య నిపుణత్వంతో
జిడ్డు కృష్ణమూర్తిగారి ఫిలాసఫీ, గూటాల గారి ఆంగ్ల సాహిత్య
సేవ చెప్పుకుంటూ,
మురిసి పోదాం మనందరం
మనందరం–అమెరికాలో తెలుగు భాషాభిమానులందరం!

--శ్రీనివాస్
West Nyack, NY

(ఏప్రిల్ '97 కవితాగోష్ఠి నుండి)

# స్నేహ (వావి-వలస)

-పులవర్తి రామారావు, Iselin, NJ

స్నేహ...

మెట్లు దిగుతూ లివింగ్ రూమ్‌లోకి ప్రవేశిస్తూ 'Dad' అని పిలిచింది. కుడిచేతిలో టెన్నిస్ ర్యాకెట్, ఎడమ చేతిలో ముఖము మీద జారే బాబ్డ్ హైర్‌ను వెనుకకు జరిపింది. టెన్నిస్ కోర్టుకు సరిపోయే స్కర్ట్, హాఫ్ స్లీవ్ షర్ట్ తెల్లని డ్రెస్‌కు మ్యాచింగ్ తెల్లని రీబాక్ స్పోర్ట్సు షూస్, సాక్సు, చక్కని హుషారైన యువతి. దాదాపు 20 సం.ల వయస్సు, పసిమి ఛాయ. 5' 6''. ఆకర్షణీయమైన విశాల నయనాలు, సొగసు, చొరవ. డిగ్రీ స్టూడెంట్.

విలాసంగా మెట్లు దిగి తండ్రి దగ్గరకు వెళ్ళి నిలిచింది. డా. కృష్ణరెడ్డి సోఫాలో కూర్చొని నిదానంగా టి.వి.లో బేస్‌బాల్ ఆట తిలకిస్తున్నారు. శనివారం శలవు దినం గదా. కాల్‌డ్యూటీ లేదు. ఆట చూస్తూ కాఫీ త్రాగుతున్నారు. సమయం 10గం. కావచ్చు.

'Dad, I am on my way to the court, sky is fine, and my boy friend, the next door neighbor Bill will go with me. We together will play two or three sets, relax and eat pizza or sandwiches out. I will join you and mom at lunch around 2 P.M. O.K?'

'O.K. Baby! mind the wheel and the road when you drive'

రెడ్డిగారు బదులు చెప్పి, టి.వి. ఆఫ్ చేసి దిగాలుగా ఆలోచనలో పడ్డారు. బయట కారు బయలు దేరిన శబ్దము.

మరి కొద్ది సేపటికి డోర్ బెల్ మోగింది. రెడ్డిగారు తలుపు తెరిచి చూస్తే ఎదురుగా మిత్రులు అనంతశర్మ, కంప్యూటర్ సైంటిస్టు. పదేండ్ల క్రితం కాకినాడ నుండి వచ్చి న్యూజెర్శిలో స్థిరపడ్డారు. రెడ్డిగారు అంతకు ముందే మరో పదేళ్ళముందు, తిరుపతి నుండి వచ్చి జనరల్ సర్జన్‌గా ప్రాక్టీస్ ప్రారంభించేరు. అప్పట్లో న్యూజెర్శిలో తెలుగువాళ్ళు తక్కువ. వారి పరిచయం క్రమేపి గాఢ స్నేహంగా వృద్ధి చెందింది. మనసులో దాపరికాలు, మొహమాటాలు లేవు. రెడ్డిగారు సాదరంగా ఆహ్వానించేరు. శర్మగారు లోనికి వచ్చి ఎదుటి సోఫాలో కూర్చుంటూ,

'రెడ్డిగారూ! ఏమిటిది? ఒంటరిగా ఏదో ఆలోచిస్తూ కూర్చున్నారు? స్నేహ ఇప్పుడే బయట ఎదురైంది. టెన్నిస్ రేకెట్ తో బిల్‌తో కారెక్కుతూ కనపడింది. బహుశా టెన్నిస్ కోర్టుకు ప్రయాణమైనట్లుంది.'

శ్రీమతి రెడ్డిగారు ఘుమ ఘుమ్మనే కాఫీ కప్పులతో బయటకు వచ్చి టేబిల్ మీద వుంచి శర్మగారిని పలకరించింది.

'అన్నయ్యగారూ, కాఫీ తీసుకోండి. అమ్మాయి స్నేహను చూసేరుగా. టెన్నిస్ అనీ, డాన్సు క్లబ్బులనీ, బాయ్ ఫ్రెండ్సని ఆమె గొడవే ఆమెది. కాలేజి క్లాసులలో మెరిట్ చూపుతున్నదని తగిన మంచి మ్యాచ్ కోసం కళ్ళలో వత్తులు పెట్టుకొని వెతుకుతున్నాము. మొన్న ఆమధ్య ఇండియా వెళ్ళినప్పుడు మాకు నచ్చిన డాక్టరు కుర్రవాని సంబంధం మేము చూచేము. మా కులస్థుడు, నిదానస్థుడు. తల్లితండ్రులున్నారు. అమెరికా వచ్చి జాబ్ చేస్తానన్నాడు. తల్లితండ్రులు వృద్ధులు. వారిని కూడా తనతో తెచ్చుకుంటానన్నాడు. అతడు అస్వతంత్రుడని, ఛాందసుడని స్నేహ నింద వేసి ఆ సంబంధం తిరస్కరించింది. మా అవస్థ, ఆందోళన చూస్తున్నారు కదా!'

కాఫీ తాగుతూ శర్మగారు సమాధానంగా అన్నారు.

'విన్నానమ్మా, విన్నాను. డోలు వచ్చి మద్దెలతో మొర పెట్టుకున్నట్లుంది మీరు చెప్పేది. పిల్లల వివాహ సమస్య వలస వచ్చిన తెలుగు వాళ్ళందరికీ వున్నదేగా. ఇండియాలో మనవన్నీ అరేంజ్‌డ్ మారేజెస్ కదా. తల్లి తండ్రులు సంప్రదాయము, పేరు ప్రతిష్ఠ, హోదా విచారించి వధూవరులను ఎన్నిక చేసేవారు. ఆ సంసారాలు ఎగుడు దిగుళ్ళు లేక కలకాలం నిలిచేవి. అక్కడి విలువలు అవి. ఇక్కడి విలువలు వేరే వేరు. కుటుంబ విలువలకు తావు తక్కువ. నదురు, స్నేహం వుంటే చాలనే ధోరణి ఇక్కడి పిల్లలకు.'

కృష్ణా రెడ్డిగారు కలుగ చేసుకుంటూ 'అదేనండి నేను చెప్పేది శర్మగారూ. తెల్లవాళ్ళంటే వారిదో ప్రపంచం. వాళ్ళ చర్చలు, క్లబ్బులు, డాన్సులు, వంట వార్పులు అలవాట్లు అన్నీ ప్రత్యేకం. వాళ్ళలో అన్నీ ప్రేమ పెళ్ళిళ్ళే. వాళ్ళ డేటింగ్సు, boy/girl friends, సింగిల్ కుటుంబాలు, డైవోర్సులు, ఆ వెనుక వచ్చే కోర్టు కేసులు, సెటిల్‌మెంట్సు మనకు పూర్తిగా కొత్త. ఆవేశంతో ఊబిలోనికి దూకితే ఆ తరువాత వారేమయ్యేది, మనమే మయ్యేది? చెప్పండి.'

రెడ్డిగారికి అడ్డు తగులుతూ శర్మగారు, 'ఇప్పుడు మాత్రం మనమేమి చేస్తున్నామండి. మన పిల్లల అలవాట్లు, విద్యాబుద్ధులు, వేష భాషలు అన్నీ ఇంచుమించు తెల్లవారివేగా. చర్మం రంగు మాత్రమే తేడా. మనము ఇక్కడకు వలస వచ్చి స్థిరపడిన తరువాత ఇవన్నీ సమస్యలుగా పరిగణిస్తే ఎల్లాగండి? ఎప్పుడో ఒకప్పుడు అమెరికన్ సొసైటీలో కలసిపోక తప్పదు. ఓటు హక్కు పొందేకనైనా. కాస్త ముందూ వెనుక తేడా, నాకైనా మీకైనా. నన్ను ముట్టుకోకని మడిగట్టుకుని వేరే కూర్చోడము అందరికీ సాధ్యము కాదు. అందరితో బాటు మనమూ ఉరుకులూ పరుగులూ పెట్టాల్సిందే.'

రెడ్డి: 'శర్మగారూ! మీరే ఆవిధముగా నిర్ణయిస్తే ఎల్లాగండి. మనవారిక్కడ గుళ్ళు, గోపురాలు, పూజలు, పునస్కారాలు ఎవరు మారేరండి? అమెరికాలో స్థిరపడినంత మాత్రాన మన పద్ధతులు మారాలని రాజ్యాంగంలో లేదే. వలస వచ్చిన వాళ్ళందరు వివిధ జాతుల వారే గదా. ఎవరి మతాలు అలవాట్లు వారివి. వర్కు ప్లేసులోను, సంఘంలోను, రాజకీయాలలోను కలవక తప్పదు. దేశ చట్టాల్ని గౌరవించాల్సిందే. అదే హద్దు. దానిని మించి ఎవరి ఆచార వ్యవహారాలు వారివే ప్రస్తుతానికి. ఆ పైన వచ్చే తరాలవారు ముందు ముందు ఏవిధంగా మసలుతారో మనం ఇప్పుడు ఊహించలేము, దాని అవసరమూ లేదు'.

శర్మ: 'బాగుంది. చరిత్రలో ఎన్ని దేశాలలో ఎన్నెన్ని వర్ణ సంకరాలు కాలేదు. కాని చరిత్ర వేరు, సమకాలీన నిత్య జీవితం వేరు. నిత్య జీవితంలో మన అలవాట్లు. సంప్రదాయాలు కొంతలో కొంతైనా పాటిస్తూనే వున్నాము. ఏమైనా కొంత ఘర్షణ, రాజీపడటము, మేళవింపు తప్పవు. ఈ తరం పిల్లలకు అటే మొగ్గు, అమెరికాలో మీ కులస్తులున్నారు మంచి హోదాలలో. వావి వరుసలు కుదిరితే మీరు సంబంధాలు కలుపుకుంటే మంచిదేమో పరిశీలించండి'.

ఇదంతా విని రెడ్డిగారిలో తొట్రుబాటు చోటు చేసుకుంది. ముఖము కంద గడ్డైంది. ఆలోచనలో పడి చివరకు అన్నారు. 'అదేనండి నా సమస్య. ఇక్కడ పుట్టి పెరిగిన పిల్లలతోనే బెడదంతా. వారికి ఏది తోచితే అదే నెగ్గాలి. సంప్రదాయాలు కాదని పిల్లలు వ్యక్తిత్వము మీదనే నిలబడితే తెలుగు వాళ్ళకు, తెల్లవాళ్ళ పిల్లలకు తేడా వుండనే వుండదు. వావి వరుసలైనా చూడక పోతే మన పెద్దరికం గంగలోనే. అందుకే మా

ఆవిడ ఇండియాలోని సంబంధాలనే చేసుకోవాలని పట్టుబడుతున్నది. అక్కడి పిల్లలు అణకువగా మంచిగా వుంటారనేదే ఆమె అభిప్రాయం' అని భార్య దిక్కులో చూచేరు.

గొంతు సవరించుకొని శ్రీమతి రెడ్డి 'అన్నయ్యగారూ, మీకు తెలియని కొత్త విషయమేమి లేదు. పూజ పునస్కారం, శుచి శుభ్రం, ఏదో కొంత సంగీత జ్ఞానం మన తెలుగువారి సంస్కృతిలోనివే గదా. మేము వరునిలో కోరేది అదే. సాఫీగా కలకాలం సాగాలి వారి సంసారం.'

చిక్కు సమస్య సమస్యగానే మిగిలేట్లుంది. దానిని ఒక కొలిక్కి తేవాలని శర్మగారు, 'రెడ్డిగారూ! అమెరికాలో రెండు దశాబ్దాలున్నా మీరు మీ తెలుగు తనాన్ని పోనిచ్చుకోలేదు. వధువులు వరులను, వరులు వధువులను దిగుమతి చేసుకొనుట ఎల్లప్పుడు వీలుకాదు. ఇంతకీ వివాహాలు మనకా, మన పిల్లకొరకా? ఇండియాలోనా, అమెరికాలోనా? కాపురం ఈ దేశములోనే – Little India లో చేసేటప్పుడు ఇక్కడి సంబంధాలనే చేసికొనుట లోకజ్ఞతేమో. ఛాందసం తగ్గాలి. అన్యోన్యత - compatibility సమస్య కాకూడదు. మీ కులములో కాకపోయినా మీకు తెలిసిన ఇతర హిందూ కుటుంబంలోని మంచి సంబంధం నిర్ణయించుకోండి మీకు, స్నేహకు నచ్చినది. ఇంతకీ స్నేహ మనస్సు తెలుసుకున్నారా లేదా? ఆమె ఈ తరం అమెరికన్ పిల్ల. ఆమె అభిరుచులు, శ్రేయస్సూ రెండూ మీరు గమనించాలి.'

రెడ్డిగారిలో ఉత్సాహం పెరిగింది. 'శర్మగారూ! కొత్త కొత్తపంధాలను చొరవగా వివరించేరు. పప్పు అన్నం తినే మీకు ఇంత ధైర్యం ఎవరిచ్చారండి? నీతి నిజాయితి ముఖ్యం, కులం ఆ తరువాతే అనటానికి.'

శర్మ: అంతా ఏడుకొండలవాని దయే. సహస్రకోటి సమస్యలకు అనంతకోటి ఉపాయాలు. త్వరలో ముహూర్తం పెట్టించండి. మీ సందడిలో మా పప్పు అన్నం మరవకండి. ఇక లేస్తాను. మా ఆవిడ నేను తిరిగి చేరితేగాని ముద్ద ముట్టదు...... ✪

---

## షడ్రుచుల ఉగాది

'తీపి' కలలన్నీ నిజం చేసుకోవాలని
'కారపు' కోప తాపాల భావాతీతంగా
'వగరు'గా కనబడే వాస్తవాలతో
'పులుపు' జీవితం కుస్తీ పడితే...
'లవణం'లా శరీరం కరిగినా
'చేదు' అనుభవమే చివరకు మిగుల్తోంది
షడ్రుచుల సంగమమే జీవితమంటూ
ఉగాది ప్రతియేటా వస్తోంది
చేదు కలనైనా మార్చి
తీపి అనుభవంగా మిగిల్చే
ఉగాది యిదేనేమోనని
మనసు ప్రతిమారూ ఊహిస్తోంది
ఈ ఊహ నిజమయ్యే
'ఈశ్వర' నామ సంవత్సరం మీది కావాలని
నిండు గుండెతో కోరుకొంటూ...

--శాంతి కుమార్
New Jersey

## పితృదేవోభవ

ఆంధ్ర గీర్వాణ భాషల రెంటి నవలీల నేర్చి
హలము కలముల రెండింటి నలవోకదాల్చి
గద్య పద్య రచనలతోపాటు సేద్యమును జేసి
సరస సాహితీ సీమల సాగుజేసిన హాలికుండు

తేనెలొలికెడి తెనుగు పద్యాలతోనె
మాకు లాలిపాటలు పాడిన జనకుడతడు
ఓనమాలతోనె ఓంకార రూపుని
నాదు మదిలోన నిల్పిన గురువరుండు

మృదుమధుర గాత్రమున మధువులొలికించి
కృష్ణ శతకముతోనె కవితలను రుచిచూపి
పాఠశాలల మాకు తెలుగు వెలుగుల జూపి
పటుతరముగ భాషానురక్తిని యిచ్చిన భావుకుండు

హరినామ స్మరణమే ముక్తిదాయకమని యెంచి
భక్తిమీరగ మది 'భావనారాయణు' తలచి
భాగవత కథలను 'భక్తాంజలి'గ విరచించి
బహు ప్రశంసల నొందిన విబుధవరుడు

శివకేశవుల కిసుమంతయైన భేదమ్ము చూపక
ఎదను శంభుని కొలిచి, శివనామమును తనుదాల్చి
అర్థించు విద్యార్థి బృందముల కుచిత విద్యలనొసగి
ఊరి తలమానికమై బరగిన ఉభయభాషా కోవిదుడు

సాధు హృదయముతోడ, సమవర్తనము తోడ
సరస సల్లాపాల, చతుర యుక్తులతోడ
గురువరేణ్యుడై, ఉభయభాషా ప్రవీణుడై
పండితుల పామరుల ప్రణతులందిన యొజ్జ

కర్ణపేయము కాగ గీతపారాయణము జేసి
జాను తెనుగు పదముల ననుదినము శ్రావ్యముగ
కావ్యగానము జేసి, అనురక్తి తెలుగు భారతిని గొలిచి
సదా నాదు మనమున నిల్చు గురువు నా తండ్రియతడు

పోతనార్యుని పలుకైన ఆర్తితో పిలుచు ఆవు పిలుపైన
సంస్కృతాంధ్ర కళాశాలయైన, యింటి ముందరి పశుశాలయైన
సాహితీ సభలైన, సాగు చేసెడి చేలైన
పద్యకావ్యములైన, పంటధాన్యమునైన

ఏకభావముతో చూచి తృప్తి చెందిన తపసి
బంధు మిత్ర ప్రియుడైన నా ఆత్మబంధువతడు
'ఉప్పల' వంశాబ్ధి సోముడై వాడవాడల నుతులనంది
కరుణ కన్న బిడ్డల గాచిన కోటయ్యచౌదరతడు.

--సుప్రభ
**Morristown, NJ**

Panasonic Littmann™ SHARP CROSS®

Nintendo® SONY Moulinex aiwa SEIKO

PARKER CITIZEN CASIO Canon PRESTO®

AMPLE FREE PARKING

# BUY RITE ELECTRONICS

WE SHIP DAILY NATIONWIDE FOR MAIL ORDERS

*Your Favorite 110V/220V Electronics Store Serving the Community Since 1989*

**WE WILL MATCH OR BEAT ANY ADVERTISED PRICES ON 220V APPLIANCES**

**Call India 59¢/minute 24 Hrs. 7 Days A Week NO SWITCHING REQUIRED**

Panasonic NTSC 4 Head VCR
36 Exp. Film (Kodak)
Sony HF 90 (Box of 10)
T-120 VDS Video Cassettes
Audio Head Cleaner
Video Head Cleaner
Japanese Watch (QTZ)
Hand Held Games
Citizen Mens & Ladies Qtz Watch
Battery Charger 110V/220V
Wet N Dry Grinder 110V/220V
Rechargeable Flashlight 220V
Solar Calculator
Panasonic Speaker Phone
Cordless Phone (Special)
Panasonic VCP PAL
Multi System TV: 21" wiremote
VCR Multisystem Panasonic
35 mm Autofocus Camera
Casio Digital Diary
PAL Camcorders
Indian CDs: Hindi, Punjabi, South Indian, Carnatic
Blood Pressure Monitor Digital
Blood Pressure Monitor Manual
Littman Stethescope
Thermometers Digital (Japanese)
Curling Iron 110V/220V
Binoculars
Citizen Walkman Auto Reverse
Pre-Rec Audio Casss. Large Selec.
Sony AM/FM Cassettes Walkman
Hair Dryer Folding 110V/220V
Clock Radio 110/220V
Charlie/Intimate Spray
Paring Knives
Egg Beater
Potato Peeler
Assorted Perfumes
AM/FM/SW Cassette Recorder 110V/220V
Food Chopper
Hamilton Beach Food Processor 220V
Hamilton Beach 5 Speed Mixer 220V
Hand Blender 220V
Black & Decker Steam Iron 220V
Coffee Grinder
2 Slice Toaster 220V
4 Slice Toater 220V
Toaster/Oven 220V
Osterizer 10 Speed Blade
Popcorn Maker 220V
Ice Cream Maker 220V
5 Cups Rice Cooker 110V/220V (name brand)
Blender/Food Processor Comb.
Sandwich Maker 220V
Duralex Unbreakable Glass
Cross & Parker Pens
Soft Luggage
Tortilla Maker
Roti maker 220V
Expandable Bag (Carry On)
Delsey Hard Case Luggage
Camcorder Carrying Case
Car Radio Cassette Player
Microwave Ovens (220V)
Playing Cards
Asstd. Wall Clock
Casio Data Cal. 50 Telememo
Casio Organs
AM Radio
Name Brand Jeans
Rayban Sunglasses (large variety)
Heating Pads 220V
Coffee Maker 220V
Vacuum Cleaner 220V
CD Player 220V
Atra/Trac II Blades
Gas Lighter
Nintendo 220V PAL
19" Toshiba TV NTSC
27" SONY TV NTSC
220V Emergency Lantern
Azan Alarm Clock
Breadmaker 220V
Brand name Fax 110/220V
Nivea Big Jumbo Size
Electric Kettle

We Sell Low Priced Domestic International Pre-Paid Calling Cards

We thank you for your continued patronage

WE ALSO CARRY LARGE SELECTION OF MUSIC, AUDIO CASSETTES & CDs IN HINDI, CARNATIC, TAMIL, TELEGU, CLASSICAL GHAZALS, DEVOTIONAL & MORE

Carrom Boards Now In Stock

**Authorized Agents For**

•Sumeet Asia Kitchen Machine •Sumeet Domestic Plus
•VIGO Money Transfer Home Delivery to Any Town in India

**BEST EXCHANGE RATES • SAFE • LEGAL • FAST**

**WE DO WORLDWIDE SUPER DIGITAL CONVERSION VHSC-8MM-VHS**

Parkway Plaza, 1530B Oak Tree Road., Iselin, NJ 08830
Tel: (908) 548 9462 • Fax (908) 906 9387

Oster® American Tourister Samsonite TDK GLUCOMETER ENCORE® DIABETES CARE SYSTEM LIFESCAN

1196/1097

# హైదరాబాదులో శాతవాహన వైభవం – ఏప్రిల్ 1997

తమ పరాక్రమంతో సంస్కృతితో మొత్తం ప్రపంచంలోనే సర్వశ్రేష్ఠులనిపించుకున్న తొలి తెలుగురాజులు శాతవాహనులు. మొత్తం భారతదేశాన్ని నాలుగువందల యాభై సంవత్సరాలు అవిచ్ఛిన్నంగా పరిపాలించారు. అందులో సర్వోన్నతుడు గౌతమీపుత్ర శాతకర్ణి (78 ఎ.డి) మన శాతావాహనయుగం చైత్రమాసంనుండి ఆయన పేరుమీదనే ఆరంభమవుతున్నది. వారిపై తెలుగులో హిమబిందుక, నాగనీక, శ్రావణి, శ్రీలేఖ, పాటలి వంటి ఎన్నో నవలలు వచ్చాయి. కాబట్టి చారిత్రకనవల శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శాతవాహన వైభవసదస్సును మనం నిర్వహిస్తున్నాము. మీదుమిక్కిలి ఇది స్వతంత్రభారత స్వర్ణోత్సవ సంవత్సరం కూడా. చారిత్రక నవలా పఠనం వల్ల ప్రాచీన సంస్కృతి, నాగరికత, సాహిత్యం తెలుస్తుంది. అందువల్ల మన జాతిపై అభిమానంతోపాటు ఆత్మవిశ్వాసం కూడా ఏర్పడుతుంది. చారిత్రక స్పృహలేనివాడు చరిత్రహీనుడౌతాడు – అని చారిత్రకనవలాచక్రవర్తి ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ తమ అధ్యక్ష ఉపన్యాసంలో వివరించారు.


ఏప్రిల్ 1997 మూడవవారంలో హైదరాబాదులో చారిత్రిక నవల శతాబ్ది ఉత్సవాలు జరిగాయి. ఆ సదస్సుకు ప్రొఫెసర్ శివప్రసాద్ అధ్యక్షత వహించారు. నేషనల్ ప్రొఫెసర్ ఆచార్య బి. రామరాజు సభ ప్రారంభం చేశారు. శ్రీమతి ప్రొఫెసర్ కే.కమల సంస్కృతశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం ముఖ్యవక్తగ వచ్చి శాతవాహనకాలంనాటి ప్రాకృత సాహిత్యంపై ప్రసంగించారు. సభకు ముఖ్య అతిథిగా శ్రీ గౌతమీపుత్రశాతకర్ణి రావడం ఒక ప్రత్యేక ఆకర్షణ. ఆచార్య బి. రామరాజు మాట్లాడుతూ మన ప్రాచీన పుణ్యపురుషులు, స్థలాలు, నదులు వంటివానిపై చిన్న చిన్న పుస్తకాలు అచ్చువేయించి విద్యార్థులకు అందుబాటులో ఉండేటట్లు చేయాలని సూచించారు. డా. అక్కిరాజు సుందరరామకృష్ణ మధురంగా కవితా నీరాజనం అందించారు. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల సహాయసహకారాలు లేకుండా కేవలం వివిధ సాంస్కృతిక సంస్థలు కలిసి ఈ ఉత్సవాలను నిర్వహించటం విశేషం. ఆటా, తానా, తెలుగు కళా సమితి తమ తమ వేదికలపై చారిత్రకనవల – శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవలసిన తరుణమిది. సెమినార్లు, విద్వత్ ప్రసంగాలు ప్రతినగరంలోనూ ఏర్పాటుచేసుకోవాలి. ఇలా ఆంధ్రప్రదేశ్‌లోనేగాక, దేశ విదేశాలలో ఇలాంటి కార్యక్రమాలు జరుపుకోవటానికి ఈ ఉత్సావాలు స్ఫూర్తిని అందిస్తున్నాయి. హాలుడు, వాత్సాయనుడు, నాగార్జునుడు, గుణాఢ్యుడు వంటి శాతవాహనకాలంనాటి మహాపురుషులకు ఇలా నీరాజనం అందించవచ్చు.

పై ఉత్సవాలలో భాగంగా డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి రచించిన జానపద కళాదర్శనము అనే గ్రంథం ఆవిష్కరించబడింది. 1996 సంవత్సరపు అత్యుత్తమ సాహితీపురస్కారమునందుకున్న ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ (నవల చంద్రకళ), నిశాపతి (కలకలం – కవిత), కె.ఆర్.కె. మోహన్ (కథలు) గార్లకు అభినందన సత్కారం జరిగింది. సహస్రచంద్రోదయ దర్శనం చేసిన తపోవన్ ఆధ్యాత్మిక సంస్థ అధ్యక్షులు 85 సంవత్సరాల శ్రీ వి. జగన్నాథరావుగారు కూడా ఈ వసంతోత్సవాల లో సత్కరింపబడ్డారు. జాతీయ సాహిత్య పరిషత్, సాధనాసాహితీస్రవంతి, కవిపురపు ట్రస్టు, మానసగంగోత్రి వంటి అనేక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలు జరిగాయి. సుచరిత – 97 ఈ సంవత్సరమంతా వివిధసంస్థల సహకారంతో చారిత్రక నవలల శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నది. భారత స్వాతంత్ర్యసముపార్జనలో తెలుగులోనీ చారిత్రకనవలా ప్రక్రియ ప్రధానభూమిక నిర్వహించింది. వివరాలకు: **Prof. Mudigonda Siva Prasad, "Sucharita - 97", 2-2-647/132/B, Central Excise Colony, Hyderabad - 500 013, A.P. Phone: 761 4668.** గారిని సంప్రదించండి.



# తల్లి హృదయాలు
## ఆరాటపు పోరాటమయాలు





"వంశీ! కావ్యా! లేవండి! తెల్లారింది" తల్లి సుగుణ మేలుకొలుపు.

"లేవాలి! లేవాలి! టైం ఏడయింది" అంటూ తల్లి రెండోసారి పిలుపు!


బద్ధకం అటు తిరిగి ఇటు తిరిగి చివరికి ఇద్దరూ లేచారు. టైం ఏడుంబావయింది.

"కమాన్! క్విక్! త్వరగా బ్రష్ చేసుకోండి" తల్లి ఆజ్ఞ.

బ్రష్ చేసుకొచ్చారిద్దరూ!

"మమ్మీ !డాడీ ఏదీ?"

అంటూ పిల్లల ప్రశ్న.



"ఇంకా ఇంటపేపా! అవుడే మీ డాడీ ఆఫీసుకు వెళ్ళిపోయారు"

"మమ్మీ! మరి... మరి..." అంటూ వంశీ వాళ్ళ మమ్మీ వైపు చూశాడు.

"మేథ్స్ హోంవర్కు కదూ...నైటు అడక్కపోయావా" అంటూ పిల్లలిద్దరికీ హార్లిక్స్ కలిపిచ్చింది.

"మమ్మీ! నైటు నైనయినా డాడీ రాలేదు కదా!" అంటూ అన్నయ్యను వెనకేసుకొచ్చింది కావ్య.

"సరేలేవే! ఇపుడు ఏమయింది.!ఇవ్వాళ నైటు వస్తారు గదా! అవ్వడడగండి !ఇవుడు నాకు టైం లేదు... తొందరగా రెడీకాండి! నాకు ఆఫీసుకు టైం అవుతుంది" అంటూ తొందర పెట్టసాగింది. అన్నా చెల్లెలు ఇద్దరూ హార్లిక్సు గ్లాసులతో వరండాలోకి వచ్చారు పొరుగింటి వైపు చూశారు. తన క్లాస్‌మేట్ 'మధు'కు మేథ్స్ హోంవర్క్ చెప్పినా కనపడింది వాళ్ళ మమ్మీ!

"తీరిగ్గా కూర్చుంటె స్కూల్ బస్ మిస్సవుతారు! క్విక్! . హ్యారీయప్! త్వరగా రెడీకాండ్" అంటూ తల్లి మందలింపు!

స్నానాలు చేశారు! యూనిఫారమ్ కనపట్లేదు! "మమ్మీ యూనిఫారమ్" అంటూ కోరస్‌గా అరిచారిద్దరూ! "అబ్బబ్బా! ఏమి విసిగిస్తార్రా" అంటూ బీరువాలో నుంచి డ్రస్ తీసిచ్చింది.

డ్రెసప్ అయ్యారు.

"మమ్మీ! టైం ఎయిట్ ఫిఫ్టీన్!"

"ఇదిగో! అయిపోవచ్చె!" అంటూ ఇద్దరికీ బ్రేక్‌ఫాస్ట్ రెడీ చేసింది. ఇద్దరికీ విడివిడిగా లంచ్‌బాక్స్, వాటర్ బాటిల్, చిన్న టవలు చెరో క్యారియర్ బాగ్‌లో సర్దింది.

బ్రేక్‌ఫాస్ట్ ముగించుకొని, షూస్ వేసుకొన్నా రిద్దరూ!

ఆదరా బదరాగా మగుణ స్నానం ముగించింది! డ్రెస్ అయ్యింది. బ్రేక్‌ఫాస్ట్ ముగించి లంచ్‌బాక్స్ తీసుకొని కేకేసింది "వంశీ! . కెకప్ యువర్ కీప్! ఈవినింగ్ టిఫిన్‌కి ఫ్రిడ్జ్‌లో స్నాక్స్ వున్నాయి. స్కూల్, ట్యూషన్ అయిపోగానే జాగ్రత్తగా నీవు చెల్లెలు ఇద్దరూ ఇంటికి వచ్చేయండి! సాయంత్రం కొంచెం లేటవుతుంది నాకు! ఇవాళ ఇన్‌స్పెక్షన్ వుంది" జాగ్రత్తగా ఇంటి దగ్గరుండండి!

"ఓకే! మమ్మీ! టా! టా!" అంటూ సై చెప్తి బస్టాపుకు బయల్దేరారు.

మారు గజిబిలుంటుంది బస్టాపు పేవుమీద పుస్తకాల మోత, చేతిలో కారియర్ బాగ్, ఎదురుగా మగుక్కుమనిపించే ఎండ... ఆ లేత చర్మాలు ఎండకు ఎర్రగా కందిపోయాయి. స్కూలు బస్సింకా రాలేదు. ఇంతలో తమ క్లాస్‌మేట్ అయిన మధు, మంజు ఇద్దరూ తండ్రి వెనక స్కూటర్‌లో రివ్వున వెళ్ళిపోయారు. మధు, మంజుల అదృష్టానికి కొంచెం మనసులో అసూయ లాంటిది అనిపించింది వంశీకి, కావ్యకి. తమకేమో. ఈ బస్సు కోసం ఎదురు చూపులు!

స్కూల్ బస్ వచ్చింది. అందరూ పిల్లలు బిలబిలమంటూ ఎక్కేశారు.

వంశీ ఫోర్త్‌క్లాస్, కావ్య యుకేజీ చదువుతున్నారు. ఓ ప్రఖ్యాత కాన్వెంట్‌లో! వంశీ డాడీ ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పంచేస్తున్నాడు. మమ్మీ గవర్నమెంట్ ఆఫీసులో టైపిస్టుగా పంచేస్తుంది. భార్యాభర్తలు పనిచేసి సంపాదిస్తే కాని గడవని రోజులు. తప్పనిసరి అయింది. పిల్లలను మంచి కాన్వెంట్‌లో చేర్పించి ఖరీదైన చదువులు చెప్పించాలని ఆ తల్లితండ్రుల ఆశ. కాన్వెంట్‌లో సీటంటె మజా కావా! ఎంత కష్టపడి అయినా సరే, ఖరీదైన మంచి చదువు చెప్పించాలని ఖరీదైన కాన్వెంట్‌లో చేర్చారు. కాన్వెంట్ చదువు, ఫీజులు, డొనేషన్లు, పుస్తకాలు, బస్సు ఛార్జీలు అన్నీ కలసి తడిసి మోపెడయ్యాయి. ట్యూషన్ సరేసరి తప్పదు. ఖర్చులు పెరగడంతో వంశీ డాడీ ఓవర్‌టైములు కూడా వదలట్లేదు.

లంచ్ బ్రేకయింది.

పిల్లలు క్లాసులోంచి బైటికి వచ్చారు. వంశీ తన క్యారియర్ బాగ్ తీసుకుని చెల్లెలికోసం చూశాడు. ఎక్కడా కనపట్లేదు. క్లాసు రూంలో తొంగిచూశాడు. బిక్కుబిక్కుమంటూ ఏడుస్తూ కూర్చుంది.

"కావ్యా! రా! తొందరగా టైమవుతుంది... ఏమైంది ఏందుకు ఏడుస్తున్నావ్" అంటూ ప్రశ్నించాడు.

"మరి... మరి..." అంటూ చెప్పబోతుండగా ఎక్కిళ్ళు వచ్చాయి. తొందరపడి వాటర్ బాటిల్ తీసివ్వబోయాడు. వంశీ చేయిజారింది. నీళ్ళన్నీ కిందొలికిపోయాయి. 'అరె! నీళ్ళు కింద పడిపోయాయే' అని బాధపడి చెల్లెలి క్యారియర్ బాగ్‌లో నుంచి తీసిచ్చాడు. కొద్దిగా తాగింది.

"పద! పద! టైమయితుంది" అంటూ చెల్లెల్ని పిలుచుకుని బైట కాంపౌండ్లో వున్న చెట్టు కింద కూర్చున్నారు. క్యారియర్‌లను విప్పారు. ఎప్పుడో పొద్దున చేసిన వంట! అదో రకమయిన వాసన. సాంబారు అన్నం, పెరుగు అన్నం. పిడచగట్టుకుపోయింది, కొద్దిగా నీళ్ళు కలుపుకుని అలాగే తిన్నాడు. చెల్లెలు తినట్లేదని చెప్పి కొద్దిగా నీళ్ళు కలుపుకుని అలాగే తిన్నాడు. చెల్లెలు తినట్లేదని చెప్పి కొద్దిగా అనునయించబోయాడు! కాని చెల్లెలు చూస్తున్న దృశ్యం చూసి అలాగే వుండిపోయాడు.

మధు మంజు వాళ్ళ మమ్మీ వేడి వేడి అన్నం ఇద్దరికీ కలిపి పెడుతుంటే, ముద్దుగా గారాబం చేస్తూ, ఆనందంతో తుళ్ళుతూ, నవ్వుతూ వుంటే ఆ పిల్లలను చూస్తే, చిన్ని బుర్రలయిన వాళ్ళకు తాము ఏదో కోల్పోయినట్లు అనిపించింది. వాళ్ళ అదృష్టానికి ఈర్ష్య కలిగింది.

ఇంతలో బెల్! ఆఫ్టర్‌నూన్ క్లాసెస్ తరవాత ట్యూషన్! అన్నీ ముగించుకుని, సాయంకాలం అయిదు గంటలకు బస్సెక్కారు. బస్టాపులో దిగి తిరిగి ఇంటికొస్తుంటె ఉదయం చూసిన దృశ్యం తిరిగి కంటబడింది.

పొరుగింట్లో వున్న మధు మంజుల తల్లిదండ్రులు పెద్ద ఆస్తిపరులు. ఇద్దరూ ఉద్యోగం చేసే అవసరం లేదు. మధు డాడీ పెద్ద షాపు ఓనర్! పిల్లల్ని అపురూపంగా చూసుకొంటున్నారు. తన దగ్గరున్న డూప్లికేట్ 'కీ'తో తాళం తీశాడు వంశీ! రేగిన జుట్టు, ఎండకు కందిపోయిన లేత చర్మం, మట్టి గొట్టుకుపోయిన యూనిఫారమ్, షూస్, వీపుపైన బుక్స్ లగేజి, చేతిలో క్యారియర్. అలసటగా వచ్చారు ఇద్దరూ ఇంట్లోకి! పుస్తకాల బాగ్ అలా సోఫాపైకి పారేశారు! షూస్ విప్పేశారు. సాక్స్‌లు అలా పడేశారు. అన్నీ సరిదించుకోగానే పెద్ద రిలీఫ్! అలాగే వరండాలోకి వచ్చి కూర్చుండిపోయారు నిస్సత్తువగా, నిర్లిప్తంగా. సాయంకాలం చల్లగాలి వీస్తోంది.

పిల్లల్ని దగ్గరుండి స్నానం చేయించింది! ఈవినింగ్ డ్రస్ వేసింది. వేడివేడిగా బోర్నవిటా కలిపిచ్చింది. తినడానికి కారప్పూస ఇచ్చింది. ముద్దు ముద్దుగా వాళ్ళ స్కూలు విశేషాలు చెప్తుంటే, నవ్వుతూ వింటూ కూర్చుంది మధు మంజుల వాళ్ళ మమ్మీ.

ఇదంతా చూస్తున్న కావ్య అడిగింది అన్నయ్యను "ఒరే, అన్నయ్యా! మనకూ అలాంటి డాడీ మమ్మీ వుంటే బావుండేది కదరా!"


వంశీ ఏం మాట్లాడలేదు.

మౌనంగా తన బుక్స్ తీసి హోంవర్కు చేయడం మొదలుపెట్టాడు. కాంపౌండ్ గేటు కానుకుని అలా నిలబడిపోయింది కావ్య! పొరుగింటి వాళ్ళను చూస్తూ!

ఆరున్నరయింది! మమ్మీ రాలేదు... డాడీ కూడా రాలేదు. ఆకలవుతోంది!... ఏం చేయబుద్ధి కాలేదు. రిమోట్ కంట్రోల్‌తో టి.వి. ఆన్‌చేసింది కావ్య! పాట వస్తోంది.

"పొరుగు వాళ్ళ పావలాగ పెట్టిపుట్ట లేదులే

అమ్మతో నాన్నతో హాయి నోచుకోములే" ◆



# Miracles of Mother Teresa

**by Vena Chitturi**

## Street Children

A little girl was picked up from the streets of Calcutta and was brought into the Gandhi Center. She was bleeding from the head due to a bad fall. Her mother was barely able to care for her, so the Sisters took her. She was a very small child; though well over three years of age, she looked more like two. You could tell from the looks of her thin face and weary limbs that she was seriously malnourished. When she arrived, she didn't move around at all, and never uttered a single word or sound. Sadness could be seen from her pain-filled eyes and her expressionless face. It was a week later that I saw her first smile. I picked her up and took her across the room to show her a toy. Her face lit up with such a glow of excitement that it remained a lingering image in my mind. Gradually she began to run around and become more active. She was getting love and attention, in addition to regular meals and a comfortable place to sleep. She became much more receptive and open. Her mother came in one day and was so happy and surprised to see her. She told the Sister there that she hadn't expected to see her alive. But she was definitely alive, and in more ways than one.

Run by the Missionary of Charities, the Gandhi Center is a school and home for some 40 to 50 street children. Typically they come from a home that is no more than a section or corner of a sidewalk, get barely enough food to eat, and often work to keep their families going. Mother Teresa set up the Gandhi Center so that these children can receive education fitted to their circumstances. Because they must work, the time they have for any schooling is very limited. Each afternoon, the children come to the center and are provided with a square meal before class begins.

I volunteered to teach a class at the Gandhi Center during my one-month stay in July. There were other volunteers, all from different countries around the world. We taught the children both English and arithmetic. There were six girls in my class, and their ages ranged from six to nine. For one hour, I would have them work on reading, writing, and spelling, bringing out teaching aids, word games, and dittos to make it a bit more fun. The next hour was set aside for math. One or two of the girls could multiply, but the rest were still learning addition and subtraction. I spent a little time working with each of them so that I could help them in their individual areas of weakness.

## The Ill and the Orphans

For the first half of my stay, I worked mornings at Shishu Bhavan, one of the many children's homes in the city. It was divided into three wards -- one for the mentally ill and retarded children, one for the children suffering from tuberculosis, and one for the healthy orphans. The children in the wards, roughly 250 in number, ranged from months-old babies to eight or nine year-olds. I worked in different wards, looking after the needs of the children, such as feeding them and changing them. I would try to stimulate and give attention to the little ones, and play games with and teach songs to the older children. Once a week, we would clean the ward by washing the cribs and the floors and dusting the room. In the TB ward, especially, the children were either very sick and in great pain or very sedated and unresponsive. The best that we could do was to comfort them and share our love with them. Sometimes it felt as though that wasn't enough and that I should be doing more. I slowly realized, though, that the very things we were giving them, our loving care and attention, were the most important things to them. While the TB ward was very calm and quiet, the orphanage was simply bustling with playful energy. I will never forget the first time I stepped into the ward. The hall was swarming with children, and the moment I entered, a huge group came running, tugging me in every direction. All were smiling excitedly and begging to be held and entertained. I was quite moved knowing that just a little attention could make them so happy.

## The Destitute and The Dying

For the second half of my stay, my mornings were spent at the homes for the destitute and dying, Prem Dan and Nirmal Hriday, located in different parts of the city. More than 300 people, primarily elderly men

and women, stay in these homes. They tend to be severely handicapped, mentally ill, terminally ill, or some combination. Mother established the homes for the dying and destitute with the hope of giving the poorest of the poor a calm and peaceful haven during their last days of life. My day-to-day work involved seeing to the needs of the elderly patients, whether it be easing any pain or keeping their spirits up. Prem Dan and Nirmal Hriday had separate wards for the men and the women, and men and women volunteers could only work in the respective wards. We women volunteers would bathe the women and wash the ward and beds. We washed the clothes and linen from the previous day and put them out on the sun-drenched terrace to dry.

When the morning's cleaning was done, we would spend time with the women, lending an ear if they felt like talking. Not knowing Bengali made it hard for me to communicate with them, but I was able to get by using symbols and my hands. On my first day in Prem Dan, one Sister had asked me if I could speak any Indian languages. When I told her I was Telugu-speaking, her face instantly lit up. She and the other Sisters were having a difficult time determining the condition of one Telugu woman who was in the ward because they couldn't communicate with her. Could I talk with her? So while working in Prem Dan, every day I spent some time with her. She talked to me about how lonely it was not being able to talk with anyone, and how difficult it was to let anyone know when she was in pain. Having someone to talk to was just what she needed. Often it was all the women needed. Entertaining them really helped keep their moods positive and their minds off their suffering. A group of Spanish volunteers once danced the tango for the women. Their normally somber faces revealed a more spirited side as they laughed and tried the hand motions along with them. We spent the last hour each day serving the women lunch. Those who could walk, we helped into the mess hall. For those who could not walk or were too weak to get out of bed, we brought food to their bedside, and we helped them eat when they had difficulty on their own.

**Mother Teresa**

The best part of my trip was meeting Mother Teresa herself. Though she seems so frail with her small, bent figure, she is iron-willed and has a heart that never stops loving. Though she gets countless visitors each day, she tries to do a little something for everyone, such as give a warm, sincere smile and a loving touch, along with her blessings. Before leaving her visitors, she hands out small "business cards," as she calls them, with the following poem:

The fruit of SILENCE is Prayer
The fruit of PRAYER is Faith
The fruit of FAITH is Love
The fruit of LOVE is Service
The fruit of SERVICE is Peace

**Personal Growth**

Working in the two types of homes, the children's home and the home for the dying and the destitute, was very different. Shishu Bhavan was more relaxing with less work. At Prem Dan and Nirmal Hriday, I was able to see more and experience more. There the work was harder, and all manual, but it was those aspects that challenged and enlightened me. I learned humility. I also learned that tasks about which I once had inhibitions I now could do with ease. Above all, when I think back on the whole experience, I see the smile on the little girl's face in the Gandhi Center, and I realize the power of Mother Teresa's heart and the inspiration that it kindles.

For further information, you can contact me at 630-323-1966 or write to Missionaries of Charity; 54A, A. J. C. Bose Rd, Calcutta, India 700 016.

<u>**Press inquiries:**</u> Call Vena Chitturi at 217-332-3584 or Dr. Ratnam Chitturi at 630-323-1966

# Arya International Communications Corporation

ARYA COM ™

# Call India 59¢ Per Minute

## 24 Hours / 7 Days a Week
## $ 100 Prepaid Calling Card

**ANY TIME / ANY DAY**

- *No Switching*
- *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS** and mail to the address below:

## ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.

261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*

# పలుకు – పథము

–గంగరాజు సంధ్యాప్రసాద్, Vijayawada, AP

మనిషికి మాట భగవంతుడిచ్చిన వరం. నలుగురితో తాను అనుబంధం పెంచుకోవాలన్నా, తుంచుకోవాలన్నా మరి మాటే కదా ముఖ్యం.

తీయని మృదువైన మాట ఎదుటివారి మనసును సుతి మెత్తగా మీటుతుంది. మమతానురాగాలను పలికిస్తుంది. నారు మంచిదైతే వూరు మంచిదవుతుంది అంటే మన మాట తీరే మనల్ని మంచి వారుగా గుర్తింప చేస్తుంది.

కొంతమంది ఎంతసేపు మాట్లాడినా ఇంకా ఇంకా వినాలని పిస్తుంది. దానికి కారణం నొప్పించక, తనొవ్వక వారు మాట్లాడటమే. మృదు మధుర సంభాషణ చెవులకు ఇంపైన సంగీతం లాగా వినబడుతుంది.

మరికొంతమంది వారు చెప్పిందే చెప్పి డబ్బాలో గులక రాళ్ళు వేసినట్లు తమ ధోరణిలో తాము సాగుతుంటారు. ఎదుటివారు వింటున్నారా లేదా అని పట్టించుకోకుండా అనర్గళంగా మాట్లాడేస్తుంటారు. అంట్లాంటివారు వస్తే అబ్బా యీ సోది వినలేక చావాలిరా బాబూ అనుకుంటారు వినేవాళ్ళు.

మనం చెప్పేది ఎదుటివారికి ఆసక్తికరంగా వుందా లేదా, మన మాటలలో బోర్ కోట్టేస్తున్నామా అని మాట్లాడేవాళ్ళు ఆలోచించాలి. అంతేకాక ఎదుటివారికి కూడా మాట్లాడే అవకాశం యివ్వాలి. కనుక అతిగా మాట్లాడటం కూడా అంత ఆరోగ్యకరం, శ్రేయస్కరం కాదేమో.

ఇంక కొంతమంది వుంటారు. మేం వున్నది వున్నట్లు మాట్లాడతాం అంటారు. ఉదాహరణకు మీరు కట్టుకొన్న చీర మీకు అస్సలు బాగా లేదు అన్నారనుకోండి. అప్పుడు ఎదుటి మనిషికి మనస్సు కాస్త చివుక్కు మన్నట్లు వుంటుంది. కాని అదే మాటని కాస్త మృదువుగా, ఏమండి మీకా రంగు కాక ఇంకేదైనా అయితే బాగుంటుందేమో? ఇట్లా చెప్పటం ద్వారా ఎవరికీ ఇబ్బంది వుండదు. ఒకరి అభిప్రాయం చెప్పినట్లూ వుంటుంది. ఇంకొకరికి బాధ లేకుండా పోతుంది. కేవలం ఒక్కమాటలోనే కదా ఎన్నొ ఇబ్బందులొచ్చేది. ఇల్లాంటి సంఘటనలు ఎన్నో చూస్తూనే వుంటాం మన నిత్య జీవితంలో.

ఇంక కొందరు నన్నంటుకోవద్దు నా మాలకాకి అన్న చందాన ఎవరితో మాట్లాడక అంటీ ముట్టనంటు తమ బ్రతుకేదో తాము గడిపేస్తుంటారు. అసలు మాట్లాడక, నలుగురిలో కలవక వుండేవారిని 'గర్వం అందుకే మాట్లాడరు' అనే బిరుదు కూడా పడిపోవచ్చు. అతిగానూ కాక బిడియంగానూ వుండక మధ్యస్థంగా వుంటే మంచిదేమో కొన్ని సందర్భాలలో.

అసలు ఎక్కడ ఎప్పుడు ఎవరితో ఎట్లా మాట్లాడాలి అన్న పాయింట్ గుర్తు పెట్టుకుంటే ఇంక ఇబ్బందులే లేవు కదా! సమయం సందర్భాలను చూసుకొని సమయస్ఫూర్తిగా మాట్లాడితే అసలు చిక్కే లేదు. అయితే ఆ విద్య అందరికీ రాదు సుమా!

మాట అవతలవారికి మనపై సదభిప్రాయం కలిగించేదిగా వుండాలి. మన్ననలు పోందేదిగా వుండాలి.

'మౌనమె మేలు మూఢులైన మానవులకు' అన్నాడో మహానుభావుడు. అయితే మౌనంగా కూర్చుంటే పనులు ఎట్లా సాగుతాయి? అందుకే ఆలోచించి మాటల్ని జాగ్రత్తగా వాడుతుండాలి. అప్పుడే తీయని మాట తేనెల మూట అవుతుంది.

మంచి పలుకు, మంచి మార్గమునకు దారి చూపిస్తుంది. అవునంటారా? కాదంటారా?


**NU DESIGNS**
Where Creativity Blooms!
Parsippany, NJ

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

- *Wedding Mantapams
- *Distinctive Arches & Props
- *New Innovative Fresh Floral Design
- *Unique Hall & Stage Decorations
- *Custom Silk Floral Designs
- *Balloon Arches and Centerpieces
- *Customized Gifts

**Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers**

***Unbeatable Wedding & Reception Packages Available***
Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!
Call Malini Chandrasekhar (201) 884-0885



# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (6)

# గంధర్వలోకపు గాయకుడు-దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి

-డా. కల్లూరి శ్యామల, New Delhi

'తొలిమబ్బు, తెలిచాటు చెలిచందమామ, జతగూడి దోబూచి సరసాలనాడి దిగిరాను, దిగిరాను దివినుండి భువికి, నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు? నా యిచ్ఛయే గాక నాకేటి వెరపు' అని స్వేచ్ఛాగానం చేసుకుంటూ తెలుగు సాహిత్య నందన వనాన్ని పరిమళ భరితం చేసిన దేవపారిజాత పుష్పం, శ్రీ దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి. భావకవిత్వ యుగానికి మకుటాయమానమైన కవిత్వాన్ని రాసిన ఈ గంధర్వలోకపు కవిని అదృష్ట దేవత తన కటాక్ష వీక్షణాలతో పునీతున్ని చేసిందనే చెప్పాలి. వీరి జననం 1897లో పిఠాపురం సంస్థానంలో. తండ్రి దివాను. కాకినాడ రాజావారి కాలేజీలో విద్యాభ్యాసం, రఘుపతి వెంకట రత్నంనాయుడిగారి ప్రభావంలో బ్రహ్మ సమాజ కార్య కలాపాలు. తరువాత తెలుగు సినిమా కవిత్వానికి ఒక వెలుగుని, విలువని ఆపాదించి పెట్టిన పాటలు. కృష్ణ పక్షము, ప్రవాసము-ఊర్వశి, మహతిలాంటి పద్య కావ్యాలు, ఎన్నో వ్యాసాలు, వ్యాసంగాలు, ఆలిండియా రేడియోలో కవితలు, రూపకాలు, యక్షగానాలూ, కాక విశిష్టమైన గద్య రచనలు చేశారు. వీరి రచనలన్నీ వీరి అబ్బాయి బుజ్జాయి వీరి కవితా స్వర్ణోత్సవ సందర్భంలో పునర్ముద్రించారు. వీరి జీవితకాలంలోనే వీరి కవిత్వానికి విశిష్టమైన గుర్తింపు లభించి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ బిరుదాంకితుణ్ణి చేసింది. ఆంధ్ర విశ్వకళా పరిషత్తువారు కళాప్రపూర్ణ బిరుదునిచ్చారు. కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు లభించింది. ఇవన్నీ తెలుగు జాతి వీరి ప్రతిభని గుర్తించి తన్ను తాను సన్మానించుకుందనడానికి తార్కాణాలు.

ఏ కోణంలో నుంచి చూసినా దేవులపల్లి వారి కవితా మాధురి తెలుగు తల్లి శిరస్సున దేదీప్యమానంగా ప్రకాశించే పాపిట బిళ్ళ లాంటిది. ఆంగ్ల సాహిత్యంలో రొమాంటిక్ యుగంలో ఉద్భవించి, అత్యున్నత కవితా శృంగాలను అధిరోహించిన వర్డ్స్‌వర్త్, కీట్స్, షెల్లీ లను పోలిన భావకవుల ఇరవయ్యవ శతాబ్దం మొదట్లో తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన రాయప్రోలు, దేవులపల్లి, వేదుల, బసవరాజు, నాయని, నండూరి మొదలైన కవులు. ఆరోజులు సాహిత్యపరంగా తెలుగు జాతికి స్వర్ణయుగమని చెప్పవచ్చును. ఆ బంగారు కాంతులే నేటికీ ప్రసరించిన సాహిత్య రంగాన్ని శోభాయమానంగా తీర్చి దిద్దుతున్నాయనటానికి దేవులపల్లికి వారి జీవితకాలంలోనే లభించిన గుర్తింపులు, అవార్డులూ నిదర్శనాలు.

దేవులపల్లివారి కవితా స్వర్ణోత్సవ సందర్భంలో వారి అభిమానులు పూనుకుని వారి రచనలన్నిటిని ఆరు పుస్తకాలుగా ప్రచురించారు. కృష్ణ పక్షము, ప్రవాసము, ఊర్వశి మళ్ళీ ప్రచురించడం జరిగింది. ఇవిగాక వారి రేడియో నాటికలు, బృందగానాలు ఇంకా తదితర రచనలు – పల్లకీ, దనుర్దాసు, శర్మిష్ఠ, శ్రీఆండాళ్, తిరుప్పావై అని నాలుగు పుస్తకాలుగాను వారి సినీ సాహిత్యం మేఘమాల అనే పుస్తకంగాను వెలువడింది.

'పల్లకి' శ్రీ ఆచంట జానకిరామ్‌గారికి అంకిత మివ్వబడింది. శాస్త్రిగారి చేత మొహమాట పెట్టో, బలవంతంపెట్టో, అనేక రేడియో నాటికలు రచింప చేసింది జానకిరాంగారే! మా అమ్మ, నీలిదారాలు, ఉమర్‌ఖయ్యాం, గురుదేవుడు, దనుర్దాసు, బ్రహ్మర్షిమాట లాంటి ఎన్నో పద్యకావ్యాలు ఇందులో వున్నాయి. 'నీ మాట నాపాట పలికించు వేళ నాగుండె నీవుండి వినిపించవా వీణ – రాగమెరుగని వీణ రక్తినెరుగని వీణ' అని బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం గారిని ప్రార్థిస్తూ బ్రహ్మర్షి మాట అని వారి బోధలను పద్యస్థం చేశారు.

'ధనుర్దాసు' అన్న పుస్తకంలో భక్తి రసాత్మకాలైన శ్రవ్యనాటిక కళలు వున్నాయి. దీన్ని పి.వి. రాజమన్నారు గారికి అంకితం చేశారు. ధనుర్దాసు, సాయుజ్యము, గుహుడు, శివక్షేత్ర యాత్ర ఇందులో వున్న నాటికలు. వారు బ్రతికి వున్నప్పుడు తర్వాత కూడ ఆలిండియా రేడియోలో ప్రసారం చేశారు.

తరువాత తిరుప్పావై కీర్తనలు తెనుగు చేసినవి ఇంకొకొ పుస్తకం. ఈ పాటలకి శ్రీమతి అమృతవల్లీ సుందరంగారు చేసిన స్వరకల్పన కూడా ప్రచురించారు. రేడియో కొసం రాసిన శ్రీ ఆండాళ్ శ్రవ్యనాటిక కూడ ఇందులో వుంది. ఈ పుస్తకాన్ని చనిపోయిన తన కుమార్తెకు అంకితం చేశారు కవి శ్రీ దేవులపల్లి. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారికి అంకితం చేసిన శ్రవ్యనాటికలు 'శర్మిష్ఠ' పేరుతో వచ్చాయి. ఇవి గేయాత్మక నాటికలు. శర్మిష్ఠ, కృష్ణస్వామి, యమునా విహారి, ఏడాది పొడుగునా , గౌతమి, వేణుకుంజం ఇందులో నాటికలు. ఏడాదిపొడుగునా అనే నాటికలో పల్లెలో కుటుంబ జీవితం, ఏడాది పొడుగునా వచ్చే పండుగలు, పబ్బాలు, వ్యవసాయపు పనులూ గురించి చక్కగా రాశారు.

'మేఘమాల' వెండితెర పాటల పుస్తకం. బి.యన్. రెడ్డి గారికి అంకితం ఇచ్చారు. 'మల్లీశ్వరి' వీరి పాటలు రాసిన తొలి తెలుగు సినిమా. సినిమాకి వారు రాసిన సంగీతం ఈ రోజుకి కూడా వినగానే కృష్ణశాస్త్రి అని గుర్తించ గల విశిష్టమైన బాణీతో సాహిత్యంతో రచించారు. భాగ్యరేఖ, మల్లీశ్వరి, పూజాఫలం, రక్త కన్నీరు, సుఖదుఃఖాలు, ఉండమ్మా బొట్టు పెడతా, ఏకవీర లాంటి ఎన్నో చిత్రాలు పాటల వల్లనే ప్రాముఖ్యాన్ని పొందాయి.

ఇవన్నీ ఒక ఎత్తూ! వారి కృష్ణ పక్షము ఒకటీ ఒక ఎత్తూ! దీనిలోనే ప్రవాసము, ఊర్వశి కూడా వున్నాయి. ఇందులో వీరి కవిత్వం గురించి కొంత ప్రస్తావించుదాం!

కవి స్వేచ్ఛా జీవి. భావ విషయంలో స్వేచ్ఛా విహారం చేసే కవికి అడ్డూ, ఆపు వుండవు. తొలిమబ్బు, తెలిచాటు చెలి చందమామ, జతగూడి దోబూచి సరసాలనాడి, దిగిరాను, దిగిరాను దివినుండి భువికి! అంటూ నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు, నాఇచ్ఛయేగాక నాకేటి వెరపు అని పాడుకుని కవి తన స్వేచ్ఛా ప్రియత్వాన్ని ఎలుగెత్తి చాటారు. అంతే కాదు! ప్రతి కళా కారుడిలోను నిక్షిప్తంగా వుండే స్వాతంత్ర పిపాసను వ్యక్తం చేశారు. 'ఏను స్వేచ్ఛా కుమారుడ, నేను గగనపథ విహార విహంగమ పతిని, నేను మోహన వినీల జలధర మూర్తిని, నేను ప్రళయ ఝంఝూ ప్రభంజన స్వామిని' అంటూ నేను అనే మరో ఖండికలో వీర విహారం చేస్తారు.

దేవులపల్లివారి కవిత్వంలో మనకి కొట్ట వచ్చినట్లు కనిపించే మరో గుణం వారి ప్రగాఢమైన సౌందర్యాభిలాష. కవిత్వపు విలువలని, సాహిత్య విలువలని తెలిసిన కవిగా సౌందర్య తత్వాన్ని గానం చేసి, దానికోసం కవిత్వం రాసిన కవి. వీరి కవిత్వంలో కుక్కపిల్ల అగ్గిపుల్ల, సబ్బుబిళ్ళ కనిపించవు. రాజకీయ పరమైన, సిద్ధాంత పరమైన ఏ

నమ్మకాన్ని బోధించడానికి వీరు కవిత్వాన్ని ఆయుధంగా ఉపయోగించ లేదు. కవిత్వం కోసం, కవిత్వాన్ని ప్రేమించిన కవి, తన పద్యాల్లో ప్రతి పదాన్ని నిశితంగా చెక్కి, అద్భుతమైన కవితా సృష్టిని చేశారు. అతి స్వచ్ఛమూ, పరమ సుందరమూ అయినా ప్రకృతి సౌందర్యాన్ని పకృతి ప్రత్యణువులోను తాను దర్శించి, తన కవిత్వం చదివిన వారికి ప్రత్యక్షం చెయ్యగలిగిన ఘనత దక్కించుకున్న కవి కృష్ణశాస్త్రి. 'గలగలని వీచు చిరుగాలి లో కెరటమై జలజలని పాఱు సెలపాటలో తేటనై ఈ అడవి దాగిపోనా పగడాల చిగురాకు తెరచాటు తేటినై, పరువంపు విరి చేడె చిన్నారి సిగ్గునై ఈ అడవి దాటిపోనా, ఎట్లైనా నేనిచటనే ఆగిపోనా' అని పాడుకుంటూ ప్రకృతి సౌందర్యంలో తాను తాద్యాత్మం చెంది, తన కవితలో పాఠకులు తాదాత్మ్యం చెందేలా రాశారు.

దేవులపల్లివారి సౌందర్య పిపాసని గూర్చి చెప్పినపుడే వారి ఊర్వశిని కూడ ఒకసారి స్మరించాలి. ఊర్వశి ఒక ఊహా సుందరి. కవి యొక్క స్వాప్నిక స్మామ్రాజ్యానికి పట్ట మహిషి. ఒక సౌందర్య తత్వం. భారతీయ సాహిత్యంలో ఊర్వశీ తత్వము ఒక ప్రత్యేకంగా చదవ దగిన అంశము. సీత విశ్వమాతగా, రాధ విశ్వ ప్రేయసిగా, ఊర్వశి విశ్వ యొగినిగా భావించి భారతీయ కవులు గానం చేశారు. ఋషుల తపస్సులను భంగం చెయ్యటానికి తమ సింహాసనాన్ని పరి రక్షించుకోవటానికి అప్సరసలు దిగి వచ్చేవారు మన పురాణేతిహాసలలో. రంభ ఋషుల తమో గుణానికి, మేనక రజోగుణానికీ, ఊర్వశి సత్వగుణానికి సవాలు చేసేవారని ఇతిహాసాలు చెపుతాయి. నారాయణ ఋషి బ్రహ్మ సృష్టికి సవాలుగా తన ఊరువులలో నుంచి సృష్టించిన కారణంగా ఈమె ఊర్వశి. పురూరవుడు ఊర్వశి కోసం పడిన తపన ఊర్వసి దిగివచ్చి పురూరవుణ్ణి తరింప చేసిన వృత్తాంతం బ్రహ్మ పురాణాలలో చెప్పబడింది. హిందీలో దినకర్, బెంగాలీలో టాగూర్, అరవింద ఋషి, తెలుగులో చలం, కృష్ణశాస్త్రి ఊర్వశి ని గురించి గానం చేశారు. అయితే ఒక సాధనలో ఒక స్థాయికి వచ్చాక ఊర్వశి ఒక్క ఊహాసుందరి మాత్రమే కాదు, భగవంతుడి వేపు మానవుడు చేసే ప్రయాణంలో అతనికి తోడై నిలచే సహచరి. ఇంద్రియాల ద్వారా ఇంద్రియాతీతమైన స్వర్గం వేపు మానవుణ్ణి నడిపించే జ్యోతి పురూరవుడికి ఊర్వశి పట్ల వుండే తపన కాంక్ష దినకర్ తన ఊర్వశి ని అద్భుతంగా వర్ణిస్తారు హిందీలో. కృష్ణశాస్త్రి గారి ఊర్వశి వారి వూపిరి 'ఆమె కనులలో అనంతాంబరపు నీలి నీడలు కలవట! అవి అర్థమ్ము కాని భావగీతమ్ములట! ఆమె తొలి ప్రేయసి! తొలి యోగిని కూడ! కవియొక్క జీర్ణ జీవిత ప్రాంగణంలో ఊర్వసి ప్రవేశించగానే వారి బ్రతుకు పాటయ్యె, పక్షియ్యె, ఆశయ్యె, హాయియ్యె, దెసదిశల మీయనో, దివ్యపదమంటూనో' అంటూ పాడుకున్నారు!

వేదనలోంచి ఉద్భవించిన సాహిత్యానికి ఒక అతీత మాధుర్యముంటుందనేది ఒక విశ్వ జనీనమైన సత్యం! దీనికి వ్యాఖ్య కృష్ణశాస్త్రి వొకచోట 'నాకు కన్నీటి సరులు దొంతరలు కలవు! నా కమూల్య మపూర్వ మానంద మొసగు నిరుపమ నితాంత దుఃఖపు నిధులు కలవు!' అని ప్రకటించి వేదనకీ దుఃఖానికీ తన కవితలో అత్యున్నతమైన స్థానాన్ని కల్పించారు. మళ్ళీ 'ప్రవాసము' లో ఒకచోట 'ఏనొక వియోగ గీతిక'ని అని చెప్పుకుంటూ 'ఈ ప్రవాస యాత్రారతి ఇటులే నేను కదిలి పోవుదు నాశావకాశములను, ఒక్క నిట్టూర్పు పోలిక, ఒక్క మౌన భాష్పకణమట్లు, ఒక్క గాఢ వాంఛ పగిది' అంటారు! వీరికి ఉగాదులు లేవట! ఉషస్సులు లేవట! తానొక 'హేమంత కృష్ణానంత శర్వరి' అట!

మహాంధకార కలుషిత కృష్ణ పక్షంపు వీధి కరము కరము కీలించి కలసి మెలసి వున్న సహధర్మచారిణి, మధుర, మధురమూర్తి, ప్రియురాలు, సఖురాలు, పూర్ణ రాగ కలిత – ఎవరో తెలుసా? ఆయన దుఃఖమట! తాను చనిపోతే ఆమెతో ఎడబాటు కలుగుతుందేమో నన్న భయంతో తనకు మరణమ్ము కూడ వలదన్న కవి శ్రీ కృష్ణశాస్త్రి.

తర్వాత భగవంతున్ని సర్వాంతర్యామిగా కొలిచే సౌందర్య రసైక జీవిగా కవి ఏమంటున్నాడో వినండి – ఏ విధాన సౌందర్య రసైక జీవి నిలువ నేరుతునిట నొక నిముసమేని, మామకీన జీవిత శుష్కమార్గముల త్వదీయ పాద మంజీరముల్ మ్రోయకున్న! ఆటతో, పాటతో నేర్చినట్లు దేవ, ఏను కూడ నీవలె నటియింప నిమ్ము, ఎడతెగని యాత్ర నెట్లో సాగించు వరకు! ఎట్లో నీ దర్శనమ్ము సాధించు వరకు – అని ప్రార్థిస్తారు. ఆండాళ్ళు, గోదాదేవి, తిరుప్పావై, ధనుర్దాసు నాటికలు గద్య రచనలలో శ్రీకృష్ణావతార తత్వం, గుహుడు మున్నగునవి వారి భక్తి రసాత్మతకి తార్కాణాలు.

కృష్ణశాస్త్రి సామాన్య మానవుడికోసం కవిత్వం రాస్తున్నానని గాని, కవిత్వం యొక్క పరమావధి సంఘ సంస్కరణ అని కాని ఎక్కడా చెప్పలేదు. అయితే హాలికుడు, బూట్ పాలిష్ లాంటి కొన్ని ఖండికలలో మానవతావాదం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. 'బాధామయ శాతాబ్దులు వాని భయద మూర్తిలో తొంగి చూస్తాయి! వంగినవాని భుజంలో కాలపురుషుడు రచించిన దుఃఖాంత నాటకం కనిపిస్తుంది.' అంటూ ఆ వంగిన నడుమును ఎలాగున సరిచేస్తారు మీరు? ఆ క్రుంగిన భుజం ఎలాగున సరి చేస్తారు?' అని ప్రశ్నిస్తారు, వ్యథతో కవి. ఇది ఒక ఆంగ్ల పద్యానికి సారాంశం! సుబ్బమ్మవ్వ, మావూరు, బహుకాల దర్శనం లాంటి గద్య రచనలలో సునిశితమైన హాస్యంతో పాటు చక్కటి మానవతావాదం కనిపిస్తుంది.

పద్య రచనలలోనే కాక, గద్య రచనలలో కూడా వీరు సిద్ధ హస్తులని 'అపుడు నేను పుట్టి వుంటే', 'బహుకాల దర్శనం', 'పుష్పలావికలు' అనే పుస్తకాలు తెలియజేస్తాయి. 'అపుడు నేను పుట్టివుంటే' అనే రచనలో నన్నయార్యునికి మన కళ్ళ ఎదుట సన్మానం జరుగుతున్నంత సహజంగా రాస్తారు. చివరలో 'అపుడు నేను పుట్టి వుంటే పెద్దననై పుట్టి వుండేవాణ్ణి' అనే మాట ఈ రచనకి తురాయి. అన్నమాచార్యుల మీద, బసవరాజు అప్పారావుగారి మీద వీరి రచనలు అద్భుతంగా అనిపిస్తాయి. ఇవి కాక వీరి మరణానంతరం వీరి రచనలు అముద్రితాలయినవి – వాసావళి(1) , కవి పరంపర, వ్యాసావళి(2), కవితా ప్రశస్తి, వ్యాసావళి (3), మహావ్యక్తులు, వ్యాసావళి(4) అమూల్యాభిప్రాయాలు అనే పేరుతో వెలువడ్డాయి. రాజహంస ప్రచురణల వారు, బుజ్జాయి ఆధ్వర్యంలో ఈ బృహత్కార్యాన్ని సాధించారు. వీరి రచనలు 'ఇక్షుసముద్రం కలిసి ఆస్వాదిద్దాం రండి' అని ముందు మాటగా శ్రీశ్రీ ఆహ్వానించారు. 'మంగళ కాహళి', 'అమృత వీణ' వీటితోపాటు వెలువడ్డ పద్య రచనలు. ఇంకా మిగినవి అముద్రిత గేయాలని 'బదనిక' పేరుతో ఓరియంట్ లాంగ్మన్‌వారు 1994లో ప్రచురించారు. 'సుందరలోకం' అనే గేయంలో చనిపోయిన తన పాప చేరుకున్న లోకాన్ని వర్ణిస్తారు.

అక్కడ ఇంద్ర ధనస్సులు
అల్లిన పందిళ్ళు
అక్కడ వెన్నెల కలాపి
చల్లిన వాకిళ్ళు

ఆదే సుందర లోకాన్ని కృష్ణశాస్త్రిగారు చేరుకుని వుంటారు. ఈ భూప్రపంచంలో తన జీవన సహచారి దుఃఖాన్ని మఱచి అక్కడ ఊహల ఊర్వశి సయ్యాటలాడుతూ వుంటారు. ఇక్కడ మనం ఈలోకంలో మూగబోయిన ఆయన గళంలో మ్రోగే నిదురపోయిన సెలయేటి రొదలను వింటూ కలకాలం మనవాడు అని చెప్పుకుని గర్వించ గలిగిన కవిగా కృష్ణశాస్త్రిని తలుచుకుందాం. వీరు ఈ శతాబ్దపు బంగారు పేజీల్లో శాశ్వత స్థానంలో నిలిచి పోతారనేది నిర్వివాదాంశం......... ✪

**Matrimonials..................................** **June 1997**

**F97018906:** Telugu Arya Vysya brother invites alliance for sister who has Ph.D. (Mol. Biology) age 31, 5'3", currently doing post doctoral research. Please reply with biodata to O.K., 5676 Broadview Rd.. #0635, Parma, OH 44134-1642.

**F97029105:**కౌండిన్యసగోత్రం, తెలుగు బ్రాహ్మణ వధువునకు– 26, 5' 1½", ఎం.ఏ, కంప్యూటర్స్‌లో పి.జి. డిప్లొమా, సంగీతంలో సర్టిఫికెట్, హైదరాబాదు ఆకాశవాణి వీణ కళాకారిణి–వివాహవిషయమై తెలుగు బ్రాహ్మణ కుటుంబం నుండి సంప్రదించండి. అమ్మాయి ఇటీవల ఇండియానుండి వచ్చి న్యూజెర్సీలో ఉన్నది. తెల్లని రంగు, సాంప్రదాయమైన కుటుంబం, వీణ, గాత్రంలో ప్రావీణ్యత గల ఈ అమ్మాయికి మంచి చదువు, ఉద్యోగం, సంగీతం అంటే గౌరవంగల అబ్బాయిలు లేక వారి కుటుంబం వారు సంప్రదింపులకై (908) 617–1290 పిలవమని కోరుతున్నాము.

**F97029205:** Hindu parents invite alliance for Attorney daughter, US citizen, very beautiful, fair, raised with Indian values, 27,5'4", from MD's, Attorneys and/or MBAs aged 27-32 yrs. Caste no bar. Interested parties can send their recent photograph and biodata to P.O. Box 7283, Hudson, FL 34674

**F97039304**: Telugu Brahmin parents invite correspondence for their daughter 25'/5'5", fair complexion, born and raised in US - fromUS raised medical professionals. Please respond with phot and biodate to address below.

**F97039404:** Alliance invited for Telugu Srivaishnava Brahmin girl in India, 25 yrs, 5'5", very beautiful, well educated, seeking Telugu Brahmin boys, well-settled docotrs, engineers, professionas. Reply with returnable photograph and horoscope details. Please also call: (908) 845-4525

**F97059502:** Sister invites correspondence for her sister's daugher, 21 yrs., bautiful, 5'6", in final year MS in microbiology in India. Kasyapasa Gothram. Please call (718) 939-3763 during evening hours Estern Time.

**F97059602:** Inquiries invited fromgrooms for a pretty American raised petite bride of 29 years, who has a Master's in Bio-Engineering. Parents South Indian Brahmins. Call after 7PM EST (508) 881-3968.

**M97027005**: Telugu Arya Vysya, highly educated, handsome, smart professional, 26/5'8",seeks alliance from Telugu Arya Vysya, professional girls in USA. Pl.call (908) 572-2359 after 8 P.M EST.

**M97027105:** Hindu parents invite alliance for a very attractive, handsome, ambitious entrepreneur son 28/5'10" pursuing MBA from beautiful MDs, Attorneys, MBAs 23-27 yrs, 5'4" to 5'7" tall. Please reply with biodata and picture to P.O. Box 7283, Hudson, FL 34674. Caste no bar.

**M97057202:** Telugu Niyogi, Koundinyasa Gothram family invites correspondence for their brother's son, brilliant, handsome, living in India. The boy did BE and MBA (stood first in the university). Please call (718) 939-3763 after 6PM EST.


**M97057302:** US bron, 7/26/68, 5'9", 140 lbs., Kamma, fianl year/Chief Resident in Neurosurgery seeks marriage with beautiful, US cultured, educated girl, final year medical/resident. E-mail: ryalaman@pica.army.mil

**M97067501:** Alliance invited for a BE (Comp.Sci), Aruvela Niyogi, Goutamasa Gothram, working for American Airlines, Dallas, 27 yrs, 5'8", very fair boy, from fair complexioned, 5'2"-5'5" girls, any degree and from good family background. Please all (817) 545-4560 or send E-mail to: Srinivas_prasad@amrcorp.com.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**





Open House:
May 31 & June 1
10.00 AM to 6.00 PM



Next Program
Begins
June 14

# Logistic Computer Training

*A Computer Training School*
*With a Difference*

*Guaranteed job for the Top 10% students**

*Placement Assistance is available for all students through our consulting division*

*Logistic Solutions, Inc. (LSI)*
120 Centennial Avenue
Piscataway, NJ 08854
Minutes Away from Route 287, Exit 5
Visit us at : www.logistic-solutions.com

* Subject to compliance with LSI's criteria

*With over 7 years experience in consulting, LSI is now offering training programs for Beginners, which will train you in*

- *Fundamentals of computing*
- *Operating Systems : Windows, Unix and DOS*
- *Programming in "C*
- *RDBMS : Oracle with PL/SQL, Pro*C, Forms 4.5, Report 2.*
- *GUI : Visual Basic / Powerbuilder*

*Each of these modules can also be taken as a separate certificate course*

*Learn from the basics and become a Computer Pro in 160 hours*

*1-888-LSI TRAIN*

# సత్యవాణి – (నీతి పద్యములు)

ఆ॥వె॥ రాక్షసత్వమణుగు రామాయణమువల్ల
భాగవతము చదువ భక్తి కలుగు
భారతమ్ము దెలుపు బహుమనస్తత్వమ్ము
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ సాయి సేవవలన సర్వమ్ము చేకూరు
సాయిలీల దెలుప సాధ్యమగునె?
సాయిబాబ గాక సర్వేశ్వరుడెవరు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ ఆటపాటలనుచు హాయిగా తిరిగెడి
బాల్యమందు కష్టపడితివేని
దేశ చరిత మాను దేదీప్యమానట్లు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ ఎదుటివారినెపుడు ఎగతాళిజేసెడు
బుద్ధి మార్చుకొమ్ము శుద్ధిగాను
ఆదరించువాడె ఆత్మీయుడగునురా
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ దొరల రాజ్యమందు తోడేళ్ళలాగున
దొంగ స్వాములంత దోచుకొనగ
ప్రజలసొమ్ములెల్ల ఫలహారమైపోయె
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ మతము పేరుచెప్పి మారణహోమమ్ము
సల్పువాడు చాల అల్పుడగును
మతము లెవ్వియైన మంచినే బోధించ
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ మహ్మదీయుడైన మరిహిందువైనను
క్రిష్టియనుడునైన కీర్తితుండె
మానహీనుడైన మనిషేల? మతమేల
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ పరువులేని వారు పదవుల నాశించు
నీచవృత్తియెల్ల నింగికెగయ
పదవి విలువ పోయె, పరువును దిగజారె
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ టీ.వి. సెట్ల ముందు ఠీవిగా కూర్చుండి
పనులు చేయకుండ బద్ధకించు
ప్రజల సంఖ్య పెరిగె పల్లెటూళ్ళందును
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ అరువు తెచ్చుకున్న ఆభరణముకన్న
పసుపు తాడు మేలు పదిలముగను
సొమ్ము మీది సోకు శకమై మిగులును
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ ఆత్మబలము కలుగ అడ్డంకులన్నింట
అధిగమించవచ్చు అవసరమున
ఆయుధమ్ముకన్న ఆత్మబలము మిన్న
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ ఒకరి మెప్పుకోరి ఒనరించు కార్యమ్ము
ఫలితమివ్వబోక పాడుయగును
నటన తోడి బ్రతుకు నవ్వుల పాలేను
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ అరువదేండ్లు రాగ అంగమ్ములన్నియు
'సమ్మె' చేయుచుండె సాయపడక
ముదిమి రాకమునుపె ముక్తికై యత్నించు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ అహము గలుగు వాడు అధికారమెక్కిన
దొడ్డవారినెల్ల తొలగద్రోచు
గార్ధభమున కెఱుకె? గంధమ్ము వాసన
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ కష్ట జీవులందు కదలికలేనట్టి
కవులు యేల? మనకు కవితయేల
నేతిబీరలోని నేయవ్వరికి పట్టు
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ కష్టజీవియొక్క కన్నీళ్లగాంచియు
సానుభూతిజూప సంశయించు
సాటివానికన్న శత్రువే లేడురా
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ ధర్మ నిరతిలేని దాంపత్యమందున
బాధలెన్నో కలుగు భావియందు
"పెళ్ళి" లేని ప్రేమ పేకమేడేయౌను
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ పాడువృత్తి చేత పైకమ్ము నార్జించె
పట్టు 'పాన్పు' కన్న పాడె మేలు
సారహీనమైన సంసారమందున
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ తల్లిదండ్రులెల్ల తనువులు బాయంగ
అన్నదమ్ములపుడు ఆస్తికొరకు
తగవులాడుకొన్న తద్దినంబదియేల?
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు

ఆ॥వె॥ బాహ్యావృత్తులెన్ని బంగారు మయమైన
ఆత్మవిద్యలేక అవని సున్న
అట్టి విద్యనేర్వ అందుకో "గీతను"
శ్యాము పలుకు వాక్కు సత్యవాక్కు.

–శంకరమంచి శ్యాంప్రసాద్
**Palakurthi, AP**

---

## Answers:

1.Preparing identical twins artificially. 2. Sheep. 3. A lamb cloned from the adult mammary epithelial cells from the udder of a sheep. 4. The Scottish scientist whose team performed the famous cloning. 5. Roslin Institute, Scotland. 6. Preparation of adult cell for DNA, removal of DNA from egg and introduction of DNA in to the egg. 7. Electric shocks. 8 1 out of 277 attempts. 9. Bacteria, Virus and DNA. 10. A cell that results from the fertilization of egg by sperm. 11. One set (Haploid). 12. Two (diploid). 13. Two. 14. 1952 from the embryonic cells of frog. 15. A cell that is capable of giving rise to all types of cells. 16. A cell that is fully formed and can not give rise to any other cell type. 17. Cloning a full animal from a fully differentiated adult cell. 18. Yes. 19. Potential loss of biological diversity. 20 . Not very sure.

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

(908) 821-0873

3084 Highway 27
Kendall Park, NJ 08824

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**The Telugu Fine Arts Society, Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
450 West End Ave. #48
North Plainfield, NJ 07060
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation /spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE $150 ( ) FAMILY $25/Year
( ) SINGLE $20/Year ( ) STUDENT $20/Year

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Raghav Ponnaluri, 450 West End Ave. # 48, North Plainfield, NJ 07060.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*******************************************



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents